
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 354 పేజీలు : 10+4 వెల : 6.50


నకిలీ పాస్‌పోర్టు కేసులో 12 మంది అరెస్టు 2లో

మే 10 నుంచి ఎంసెట్ పరీక్షలు 3లో






## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
# 30 మంది మా వైపు

### సంచలన ప్రకటన చేసిన మంత్రి కోమటిరెడ్డి
### ఫిబ్రవరి నుంచి ఉచిత విద్యుత్ అమలు
### జగదీశ్ రేపో, మాపో జైలుకు తథ్యం
### లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు రావు: మంత్రి



**హైదరాబాద్, జనవరి23,ప్రభాతవార్త:** అవినీతికి కేరాఫ్ కెటిఆర్,కవిత, బిఆర్ఎస్ లీడర్లని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలోకి 30 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తున్నారంటూ సంచలన ప్రకటన కూడా చేశారు. గాంధీభవన్‌లో మేనిఫెస్టో కమిటీ సమావేశం అనంతరం మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ మేం ఇచ్చిన హామిలను వంద రోజుల్లోకాదు వారం రోజుల్లోనే అమలు చేసే వాళ్ళం మా ఖర్మకొద్ది మీరు అప్పులు చేసి దివాళా తీయడంతో ఆలస్యం అవుతోందని ఆయన అన్నారు. ≫2



మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావులు

## సిఎం రేవంత్‌ని కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు
### తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం
2లో



## 'జన్ నాయక్' కర్పూరి ఠాకూర్‌కు
# భారత రత్న

### సోషలిస్టు నేతగా ఖ్యాతి
### బీహార్ సిఎంగా సంపూర్ణ మద్యనిషేధం అమలు
### ఆయన శతజయంతి సందర్భంగా అత్యున్నత పురస్కారంతో గౌరవించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి23:** బీహార్ దివంగత ముఖ్యమంత్రి, సోషలిస్టు నాయకుడు కర్పూరి ఠాకూర్‌కు కేంద్రప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నతో సత్కరిస్తోంది. మాజీ సీఎంకు మరణానంతరం ఈ ≫2

# ఏప్రిల్ 16న లోక్‌సభ ఎన్నికలు?



### అన్ని రాష్ట్రాల సిఇఒలను సిద్ధం చేస్తున్న సిఇసి
### పోలింగ్ ప్రక్రియపై లేఖలు రాసిన కేంద్ర ఎన్నికల సంఘం
## నోటిఫికేషన్ తేదీపై తర్జన భర్జన

**న్యూఢిల్లీ, జనవరి 23:** లోక్‌సభకు జరిగే ఎన్నికలు వచ్చే ఏప్రిల్ 16 తేదీ జరుగుతాయని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి సోషల్‌మీడియాలో పోస్టుచేసినలేఖ ఇపుడు సంచలనం కలిగిస్తోంది. వాస్తవానికి ఎన్నికలు ప్రక్రియను ప్రారంభించేముందు అన్ని రాష్ట్రాల సిఇఒలను సమాయత్తంచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం లేఖలు రాస్తూంటుంది. ఇందులోభాగంగానే ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 16వ తేదీ జరిగితే అంతకుముందునుంచే షెడ్యూలు ఎప్పుడు విడుదలచేయాలని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహారణ తర్వాత పోలింగ్‌కు గడువు అన్ని వివరాలను నిర్ణయిస్తుంది. ఇందుకోసమే కేంద్ర ఎన్నికల సంఘం ఈ లేఖలు సిఇఒలకు రాసింది. అయితే ఢిల్లీ సిఇఒ కూడా ఈ లేఖను తన ఎక్స్ ఖాతాలో ట్యాగ్‌చేసి 11 జిల్లాల అధికారులకు పంపిస్తూ ఫాలోకావాని ఆదేశాలిచ్చారు.దీనితో ఇక లోక్‌సభకు ఏప్రిల్ 16వ తేదీనే ఎన్నికలు జరుగుతాయని రూఢి అయింది. కేంద్రఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ తేదీ ఏప్రిల్ 16వ తేదీగా నిర్ణయించినట్లు ఈ లేఖను బట్టి స్పష్టం అవుతోంది. అయితే ఎన్నికలప్రక్రియ ప్రారంభం, ముగింపు తేదీల ప్రణాళికకోసం కేవలం రిఫరెన్స్ తేదీగామాత్రమే ఇచ్చామనితర్వాత సర్దుబాటుచేసుకునే యత్నాలుచేసింది. ≫2

## నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు
### తెలంగాణలో 11, ఎపిలో 30 కేంద్రాలు
2లో






నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఏప్రిల్16న లోక్‌సభ ఎన్నికలు?

>> ఈ నోటిఫికేషన్ ఢిల్లీపరిధిలోని 11 జిల్లాల ఎన్నికల అధికారులకు జారీచేస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసినలేఖ ఆధారంగా అందరూ వెళ్లాలని ఢిల్లీ ముఖ్య ఎన్నికల అధికారి అందరికీ షేర్‌చేసారు. హటాత్తుగా ఈపోస్టుచేసిన కొద్దిసేపటికే ఢిల్లీ సిఇఒ కార్యాలయం మరోప్రకటన పోస్టుచేస్తూ ఈ తేదీని కేవలం రిఫరెన్స్ తేదీగా మాత్రమే పరిగణించామని ప్రకటించింది. ఇదే పోస్టును మళ్లీ ట్యాగ్‌చేస్తూ ఢిల్లీ సిఇఒ కార్యాలయం తాజా పోస్టుచేస్తూ కేవలం రిఫరెన్స్‌గానే పరిగణించాలని సూచించడంతో రాజకీయ పార్టీల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఏది ఎలా ఉన్నా భారతీయ ఓటర్లు సార్వత్రిక ఎన్నికలకు ఏప్రిల్‌లోకానీ మేనెలలో కానీ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందే. గతంలో 2019లో జరిగిన ఎన్నికలు ఏడుదశల్లో జరిగాయి. ఏప్రిల్ 11వ తేదీనుంచి మే 19వ తేదీవరకూ పోలింగ్ జరిగితే ఎన్నికల ఫలితాలను మే 23వ తేదీ విడుదలచేసారు. ఆనాటి ఎన్నికల్లో మోడీ బిజెపి రెండోసారి రికార్డుస్థాయి స్థానాల్లో గెలిచి పాలన పగ్గాలుచేపట్టింది. 303 స్థానాలతో బిజెపి ఎన్డీయే పక్షాలు గెలిస్తే కాంగ్రెస్ పార్టీ కేవలం 52 స్థానాలకు మాత్రమే సరిపెట్టుకుంది. ఈసారి పార్టీ కొంతమేర మెరుగుపడుతుందని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి కూటమిగా ఏర్పడిన ఇండియాసాయంతో స్థానాలు మరింత మెరుగుపడవచ్చని భావిస్తున్న తరుణంలో ఢిల్లీముఖ్య ఎన్నికల అధికారిచేసినసోషల్‌మీడియా పోస్టుతో రాజకీయ పార్టీల్లో ఇప్పటినుంచే ఎన్నికలకలకలం బయలుదేరింది.

# 'జన్ నాయక్' కర్పూరి ఠాకూర్‌కు 'భారత రత్న'

>> పురస్కారం అందచేయాలని ప్రధానిమోడీప్రభుత్వం నిర్ణయించింది. కర్పూరిఠాకూర్ 100వ జయంతి కార్యక్రమానికి ఒకరోజు ముందే రాష్ట్రపతిభవన్‌నుంచి ఈ ప్రకటన వెలువడింది. 1970 డిసెంబరునుంచి 1971 జూన్‌మధ్యకాలంలోను, 1977 డిసెంబరునుంచి 1979 ఏప్రిల్ మధ్యకాలంలోను ఆయన బీహార్ ముఖ్యమంత్రిగాపనిచేసారు. ప్రస్తుతం ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ నితీష్‌కుమార్‌జెడియునుంచి రాజ్యసభ ఎంపిగా కొనసాగుతున్నారు. ఠాకూర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ముంగేరిలాల్ కమిషన్ నివేదిక సిఫారసులను అమలుచేయాలనినిర్ణయించారని, ఆనాడు ఈ కమిషన్ వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని సిఫారసుచేసింది. ముఖ్యమంత్రిగాపనిచేసిన కాలంలోనే కాకుండాప్రముఖ సోషలిస్టు నాయకుడిగా కర్పూరి ఠాకూర్ వెలుగొందారు. ఆరోజుల్లోనే ఆయన్ను బీహార్‌ప్రజలు జన్‌నాయక్ కర్పూరి ఠాకూర్ అని కొనియాడేవారు. ఠాకూర్‌కు భారతరత్న ఎంపికపై నితీష్‌కుమార్ హర్షం ప్రకటించారు. తాను ఇప్పటికే కర్పూరిఠాకూర్ సాబ్‌కు భారతరత్న ఇవ్వాలని సిఫారసులు కూడా పంపించానన్నారు. ఇలాంటి సిఫారసులను తాము 2007, 2017, 2018, 2019 సంవత్సరాల్లోకూడా కేంద్రానికి పంపించామని, ఇప్పటికయినా ఠాకూర్ సేవలను గుర్తించడం హర్షణీయమని నితీష్ పేర్కొన్నారు. ఇక ఠాకూర్‌పరంగాచూస్తే 1970వ ప్రాంతంలో కాంగ్రెసేతర మొట్టమొదటి సోషలిస్టు ముఖ్యమంత్రిగా వెలుగులోకి వచ్చారు. ఆయన హయాంలోనే బీహార్‌లోని వెనుకబడిన ప్రాంతాల్లో అనేక స్కూళ్లు, కళాశాలలు ఏర్పాటుచేసారు. అంతేకాకుండా బీహార్‌లో సంపూర్ణమద్యనిషేధం అమలుకు తెచ్చారు. బీహార్‌లోని సమస్తిపూర్‌జిల్లాలోని పితౌంఝియా గ్రామంలో గోకుల్‌ఠాకూర్, రామ్‌దులారి దేవిలకు జన్మించిన ఠాకూర్ బాల్యంనుంచే జాతీయ వాద సిద్ధాంతాలను అలవరుచుకున్నారు. ఎఐఎస్‌ఎఫ్‌లోచేరి నరకియాశీలకంగాపనిచేసారు. డిగ్రీ చదువును వదిలి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆయన 26 రోజులు జైలులో గడిపారు. 1952లోనే బీహార్‌విధాన్‌సభకు ఎన్నికయానయరు. తాజపూర్‌నియోజకవర్గంనుంచి సోషలిస్టు అభ్యర్థిగా వచ్చారు. 28 రోజులపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లుపరిష్కరించాలని నిరవధిక దీక్షను చేసారు. విద్యామంత్రిగాను, డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిగాను పనిచేసారు. అంతేకాకుండా సంయుక్త సోషలిస్టుపార్టీకి అధ్యక్షుడిగా కొనసాగారు. బీహార్‌లోని లాలూప్రసాద్‌యాదవ్, రామ్‌విలాస్ పాశ్వాన్, దేవేంద్రప్రసాద్‌యాదవ్, నితీష్‌కుమార్‌లకు దిశానిర్దేశంచేసిన నేతఅని కూడా ఆయన్ను పరిగణిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 24-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా.9.50, ఆరుద్ర ఉ.6.26
వ.రా.7.21-9.04
దు.మ.12.04-12.49, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** అన్ని వ్యవహారాలలోనూ కొంత పురోభివృద్ధి కనబడుతుంది. కొన్ని చికాకులు కలవర పరుస్తాయి.

**వృషభం :** సంతాన కుటుంబ సంక్షేమం మానసికానందాన్ని కలిగిస్తుంది. ఆభరణాల కొనుగోలు

**మిథునం :** స్త్రీలతో విభేదాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించండి. ఆర్థికపరంగా బాగుంటుంది.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం :** లౌక్యం లోపించటం వల్ల కొన్ని సమస్యలు ఏర్పడతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**కన్య :** మంచిగా మాట్లాడే వారంతా మంచి వారు కాదని తెలుసుకుంటారు. నరదృష్టి అధికంగా ఉంటుంది.

**తుల :** ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. జనాకర్షణ వస్తువులను కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం :** మీరు పనిచేసే కార్యాలయ ప్రదేశాలలో కొంత మార్పును గమనిస్తారు. ధనలాభం.

**ధనుస్సు :** ఆలోచనను ఆచరణలో పెట్టలేని బద్ధకం శరీరాన్ని ఆవహిస్తుంది. ప్రయాణాలు.

**మకరం :** ఆరోగ్యపరంగా ఊరట లభించినా ఉత్సాహం లోపిస్తుంది. కొన్ని విషయాలు బాగుంటాయి.

**కుంభం :** మంచి చెడులను తెలుసుకుని స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. దైవదర్శనం.

**మీనం :** మీ పై చాడీలు చెప్పే సహోద్యోగులతో జాగ్రత్తగా మెలగండి. తీర్థయాత్రలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# నేటి నుంచి జెఇఇ మెయిన్ పరీక్షలు

## ఫిబ్రవరి 1 వరకు కొనసాగనున్న మొదటి సెషన్

## నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

## తెలంగాణలో 11, ఎపిలో 30 కేంద్రాల్లో పరీక్షలు

## దేశ వ్యాప్తంగా 12.30 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 1 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఈ పరీక్షలను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. నిమిషం ఆలస్యం అయినా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరు. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌లో భాగంగా నేడు పేపర్-2 పరీక్ష కొనసాగనుండగా.. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు పేపర్-1 పరీక్షలు కొనసాగనున్నాయి. తెలంగాణలో 11 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, సిద్ధిపేట, సూర్యాపేట, వరంగల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో 30 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. తెలంగాణ నుంచి 1.20 లక్షల మంది.. ఏపీ నుంచి 1.30 లక్షల మంది జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా 12.30 లక్షల దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) స్వీకరించిన విషయం తెలిసిందే. నేటి నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్న జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను ఇప్పటికే అందుబాటులో పెట్టారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలను దేశ వ్యాప్తంగా 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించనున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు.

# ఎస్‌సిఇఆర్టీ ప్రక్షాళన

## డిప్యూటేషన్లు రద్దు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 23:** ఎస్‌సీఈఆర్టీ(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్)లో డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాదాపు 50 నుంచి 55 మంది ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాల విద్యాశాఖలో ఎస్‌సీఈర్టీపై అనేక విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి నోటిఫికేషన్లు,రాత పరీక్షలు లేకుండా, వర్క్ డిప్యూటేషన్,ఓరల్ డిప్యూటేషన్ పేర్లతో సుమారుగా 55 మంది ఉపాధ్యాయులు అక్కడ పనిచేస్తున్నారు. వీరంతా 10 నుంచి 20 ఏండ్ల నుంచి అక్కడే పాతుకుపోయారనే ఆరోపణలు ఉన్నాయి. వీరిలో ఎక్కువ మంది అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో వచ్చినవారేనని సమాచారం. ఎవరైనా 5ఏళ్లకుమించి ఎక్కువ రోజులు డిప్యూటేషన్‌పై ఉండొద్దనే నిబంధన ఉంది. కానీ వీరంతా ఏళ్ల తరబడి ఎస్‌సీఆర్టీలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ డిప్యూటేషన్లను రద్దుచేసి కొత్తగా నియామకాలను చేపట్టాలనే భావనలో ప్రభుత్వంఉంది. ఇటీవలే విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఎస్‌సీఈఆర్టీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన దృష్టికి డిప్యూటేషన్ల అంశం వెళ్లింది. ఈ నేపథ్యంలోనే అక్కడ పనిచేసే వారి డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిప్యూటేషన్లపై ఎక్కడి నుంచైతే వచ్చారో అక్కడికి పోవాల్సి ఉంటుందని అంటున్నారు.

# నకిలీ పాస్‌పోర్ట్ కేసులో 12 మంది అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ జారీ చేసిన కేసులో ఇప్పటికే 12 మంది నిందితులను అరెస్ట్ చేశామని సిఐడి అడిషనల్ డైరెక్టర్ జనరల్ షికా గోయల్ తెలిపారు. తమిళనాడు స్టేట్‌కు చెందిన మెయిన్ ఏజెంట్ ద్వారా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ గుర్తించామన్నారు. ఈ కేసులో ఇన్వాల్వ్ ఉన్నవారిని ఎవరినీ వదిలిపెట్టబోమని వెల్లడించారు. తమిళనాడు ఏజెంట్ నకిలీ పత్రాలు సృష్టించి హైదరాబాద్‌కు పంపారని ఆయన పేర్కొన్నారు. అంతేగాక ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండా ఇక్కడ పోలీసులు పాస్‌పోర్ట్ జారీ చేశారని, ఆరు జిల్లాల్లో పాస్‌పోర్ట్ బ్రోకర్‌లతో పాటు తమిళనాడు మెయిన్ బ్రోకర్ అదుపులోకి తీసుకున్నామన్నారు. కరీంనగర్,హైదరాబాద్ నుంచి ఎక్కువగా పాస్‌పోర్టు పొందినట్లు గుర్తించామని,కొందరు విదేశీయులకు నకిలీ పాస్‌పోర్ట్ ఇప్పించినట్లు గుర్తించామన్నారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో కొంత మందికి వీసాలు సైతం జారీ చేశారన్నారు. శ్రీలంక యురిపియన్ దేశాలకు పాస్‌పోర్ట్ వీసాలు మంజూరు అయ్యాయని,నకిలీ పాస్‌పోర్ట్‌లు ఇప్పించడంలో ఇద్దరు పోలీస్ అధికారుల హస్తం ఉన్నట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశామన్నారు. పలువురు ఎస్బీ,పాస్‌పోర్ట్ సిబ్బంది పాత్రపై ఆరా తీస్తున్నామని, 100 మంది నకిలీ పత్రాలతో పాస్‌పోర్ట్ పొందినట్లు గుర్తించామని తెలిపారు. హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ కేంద్రంగా 96నకిలీ పాస్‌పోర్ట్ జారీ అయ్యాయని,ఉమెన్ ట్రాఫికింగ్ ఉందా లేకుంటే ఉద్యోగాల పేరుతో ఇతర దేశాలకు ఏజెంట్స్ పంపారా దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన ప్రభుత్వ సలహాదారులు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** సిఎం రేవంత్‌రెడ్డిని కొత్తగా నియామకమైన ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్సీలు జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులుగా నియామకమైన షబ్బీర్ అలీ, వేణుగోపాల్‌రావు, వేం నరేందర్‌రెడ్డి, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియామకమైన మల్లు రవి, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలు మహేష్‌కుమార్‌గౌడ్,బల్మూరి వెంకట్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. దావోస్ పర్యటనలో తెలంగాణకు రూ.40వేల కోట్లకు పైగా పెట్టుబడుల కోసం ఒప్పందాలు చేసకోవడంపై సిఎం రేవంత్‌రెడ్డికి వారంతా అభినందనలు తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి మోడీతో 2024 బాలపురస్కార్ అవార్డు గ్రహీతలు

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి23:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. మంగళవారంనాడు పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి మరీ ఆయన్ను కలిశారు. దీంతో వీరి భేటీ ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిగా మారింది. ఇదే జిల్లా నుంచి మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సైతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇప్పుడు వీరు సిఎంను కలవడం ఆసక్తి రేపుతోంది. కాగా, సిఎం రేవంత్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి నివాసం జూబ్లీహిల్స్‌లో కలిశారు. సిఎం దావోస్ పర్యటన ఇటీవలే ముగించుకుని రావడంతో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావులు కలిసిన వారిలో ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎంను కలవడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అందులోనూ కొత్త ప్రభాకర్ అపాయింట్‌మెంట్ తీసుకోగా, మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు కలిసి వెళ్లి,ముఖ్యమంత్రిని కలిశారు. అయితే తాము మర్యాద పూర్వకంగానే కలిసినట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వద్ద గన్‌మెన్ల అంశాన్ని కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కాగా, అభివృద్ధి కోసమే సిఎం రేవంత్‌ను కలిశామని, అనవసరంగా ఊహాగానాలు సృష్టించవద్దని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీని సిఎం రేవంత్‌రెడ్డి ఎలా కలిశారో నేను అలానే కలిశానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు.

# 25న ఎల్‌బి స్టేడియంలో బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌తో ముఖ్యమంత్రి భేటీ

## పెద్ద ఎత్తున తరలిరావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జనవరి 23,ప్రభాతవార్త:** బూత్‌లెవల్ ఏజెంట్లతో ఈనెల 25న హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవల్ ఏజెంట్ల సమావేశంకు పెద్ద ఎత్తున తరలిరావాలని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేవంకు ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరవుతారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి మంగళవారం జూబ్లీహిల్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌తో ఏర్పాట్ల వివరాలపై సమీక్ష చేశారు. 25 మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు సమావేశం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బూత్‌లెవల్ ఏజెంట్లు క్రియాశీలంగా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా కితాబు ఇచ్చారు. రాష్ట్రంలో జరుగబోయే పార్లమెంట్‌ఎన్నికలలో కూడా అదేవిధానం ప్రదర్శించాలని సిఎం కోరారు. ఖర్గే బూత్‌లెవల్ ఏజెంట్లకు దిశను నిర్ధేశిస్తారని తెలిపారు. ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్ల అభిప్రాయాలను కూడా ఏఐసిసి అధ్యక్షుడు తెలుసుకుంటారు. బూత్ లెవల్ ఏజెంట్లతో కూడా ఆయన మాట్లాడుతారని తెలిసింది.

# ఎమ్మెల్యేలు 30 మంది మా వైపు

>> ఫిబ్రవరిల నుంచి ఉచిత విద్యుత్ హామిని అమలు చేస్తామని ఆయన ప్రకటించారు. అయినా మా ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేశారు.దీనితో రోజుకు 11కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వంకు పడుతున్నా మా అక్క చెళ్ళెలు నవ్వుకుంటూ ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తూ పెండ్లిలకుపోతున్నరు,బిడ్డ దగ్గరికి పూళ్ళకు వెళ్ళుతున్నరు,మొన్న సంక్రాంతి పండుగకు పోయింద్రు అని గుర్తుచేశారు.అవినీతి చేసిన మీ కారణంగా రెండువందల యూనిట్ల పథకం అమలు ఆలస్యమైంది. కవిత,కెటిఆర్ జైలుకు వెళ్ళడం ఖాయం అని జోస్యం చెప్పారు. విద్యుత్‌శాఖను 70కోట్ల అప్పులు చేసి దివాళా తీయించి పద్ధతి పాడాలేకుండా చత్తీస్‌ఘడ్‌నుంచి ఎక్కువ ధరకు కరెంటు కొనుగోలు చేసి యాదాద్రి థర్మల్‌ప్లాంట్ నిర్మాణంలో అవినీతి విషయంలో జగదీష్‌రెడ్డి కూడా తప్పక జైలుకు పోతడు అని ఆయన అన్నారు. విద్యుత్‌శాఖ డెబ్బైఏండ్లపైబడి వున్న ప్రభాకర్‌రావు అనే యువకుడు మొత్తం విద్యుత్ వ్యవస్థలను నాశనం చేసిండు మా ముఖ్యమంత్రి రివ్యూకు పిలిస్తే పారిపోయి దాసుకున్నడు,జైళ్ళో పెట్టడానికి వయస్సు సంబంధంలేదు రడీగా వుండండి. 200 యూనిట్లు కరెంటు బిల్లు కట్టవద్దని, ఆరు గ్యారెంటీల అమలుకు ముఖ్యమంత్రి ఇంటికి వెళ్ళాలని కెటిఆర్ రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. గతంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని హామి ఇచ్చారు చేయలేదని దళితులను నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పిఇవ్వలేదని నిరుద్యోగలను రెచ్చగొట్టి మీ ఇంటిపైకి పంపుమంటావా ? అని కొమటిరెడ్డి ప్రశ్నించారు. వందరోజుల్లో ఇచ్చిన హామిలను నిలబెట్టుకొంటాం అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని ఆయన జోస్యంచెప్పారు.కెసిఆర్ కుటుంబంలో బావ బామ్మర్ధులు తన్నుకుంటుంటే జగదీశ్‌రెడ్డి బ్రోకర్‌లా పని చేశాడంటూ చురకలు వేశారు. జగదీశ్‌రెడ్డి లాంటి చిల్లర వ్యక్తులు ప్రజల కోసం పనిచేసే నాపై విమర్శలు చేస్తుండని వెంకటరెడ్డి విమర్శించారు. ఒక్క సీటు కూడా గెలవరు అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుతాం వందరోజుల్లో అన్ని చేసి తీరుతాం కేసిఆర్ చేసిన నిర్వాకం వల్లే రాష్ట్రం అప్పులపాలైంది అందువల్లే జాప్యం జరుగుతుందే కానీ అమలు చేయకుండా తప్పించుకోవాలని కాదు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతోందని ఆయన తెలిపారు. మేం ప్రజలను రెచ్చగొడితే ఫామ్ హౌజ్ కూడా దాటరని ఆయన అన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:23/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 432596
2nd Prize Rs.7000/- 68321
3rd Prize Rs.3500/-
10691 13946 38093 50122 51079
60448 65728 67558 74158 84669
4th Prize Rs.200/-
1123 1256 4694 4858 5752 6654 7099
7107 7320 7938
5th Prize Rs.100/-
3196 4091 5725 5756 6209 7704 7718
7811 7987 9025
6th Prize Rs.50/-
0007 1355 3302 4712 6069 7548 8949
0209 1562 3401 4826 6252 7668 9139
0253 1595 3517 4838 6253 7721 9204
0285 1703 3565 4849 6296 7739 9424
0297 1943 3710 4866 6371 7758 9446
0298 2197 3801 4889 6511 7763 9519
0461 2471 3945 4932 6530 7973 9650
0536 2476 3961 5309 6562 8076 9664
0683 2660 4184 5402 6574 8150 9868
0801 2697 4189 5638 6595 8163 9952
0874 2903 4214 5662 6602 8392
0907 2914 4326 5704 6641 8461
1085 3214 4370 5721 6913 8512
1106 3240 4437 5870 7109 8522
1180 3300 4699 5883 7531 8621

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 723987
2nd Prize Rs.7000/- 64799
3rd Prize Rs.3500/-
06896 26205 29093 31252 40826
42302 63366 74381 90642 95861
4th Prize Rs.200/-
0104 0386 0418 0696 1978 2373 2597
4610 6678 7766
5th Prize Rs.100/-
0431 1493 2773 3326 3929 5213 5542
5962 6817 8326
6th Prize Rs.50/-
0003 1282 2395 3543 5098 6651 8700
0011 1355 2446 3585 5121 6698 9117
0045 1410 2528 3768 5183 6782 9128
0083 1524 2627 3862 5258 6881 9183
0084 1537 2690 3902 5328 6949 9241
0278 1557 2711 3941 5486 7122 9407
0368 1727 2759 3967 5558 7362 9472
0374 1771 2799 4401 5632 7400 9900
0432 1801 2897 4651 5809 7794 9984
0725 1926 2936 4768 5854 8040 9991
0761 2021 3110 4782 5884 8082
0793 2037 3280 4863 5978 8325
0852 2159 3289 4885 6475 8344
1182 2311 3473 5018 6482 8635
1251 2339 3502 5029 6557 8646

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:23/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 895249
2nd Prize Rs.7000/- 08448
3rd Prize Rs.3500/-
06023 06126 14020 20181 23277
27961 48942 70733 88604 90838
4th Prize Rs.200/-
0404 0564 0852 1242 1719 1956 2952
6229 6683 7320
5th Prize Rs.100/-
0050 0428 2783 3866 4465 5479 7825
8147 8674 9206
6th Prize Rs.50/-
0243 1726 3470 5205 6450 7763 9181
0244 1797 3559 5309 6457 7828 9214
0324 1901 3668 5386 6509 7988 9272
0397 2135 3704 5544 6617 8051 9382
0427 2257 3737 5550 6621 8086 9596
0560 2288 3916 5552 6646 8133 9606
0656 2435 3945 5610 6725 8402 9701
1169 2581 4019 5783 6825 8446 9792
1175 2601 4073 5904 6839 8491 9824
1334 2672 4088 5927 6901 8496 9843
1531 2818 4188 6009 7198 8842
1576 3209 4233 6142 7211 8844
1592 3257 4240 6162 7387 8921
1652 3287 4626 6353 7660 8950
1713 3382 4747 6358 7738 9161

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 175354
2nd Prize Rs.7000/- 31753
3rd Prize Rs.3500/-
03221 04889 12657 21077 21786
26820 29646 81713 97763 99167
4th Prize Rs.200/-
0440 2409 2547 4164 4188 7864 8480
8622 8826 9326
5th Prize Rs.100/-
0129 0145 0558 0774 1443 1943 2585
2949 3343 7072
6th Prize Rs.50/-
0060 1210 2994 4484 6219 7199 8900
0077 1234 3028 4555 6243 7305 9011
0255 1420 3074 4637 6509 7333 9193
0380 1441 3187 4766 6566 7342 9212
0389 1453 3495 4777 6626 7711 9464
0447 1572 3519 4781 6703 7767 9519
0694 1674 3820 5004 6723 7775 9833
0725 1693 3822 5011 6730 7925 9885
0840 1822 3901 5143 6777 7950 9905
0855 2093 3925 5191 6841 8284 9915
0920 2603 3953 5363 6900 8366
0979 2610 4165 5418 6949 8410
1135 2611 4187 5622 7034 8595
1138 2712 4261 5700 7060 8854
1145 2982 4384 5799 7142 8882

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:23/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 559833
2nd Prize Rs.7000/- 36016
3rd Prize Rs.3500/-
07592 11138 21714 57882 62553
65436 81598 82423 84594 95941
4th Prize Rs.200/-
0987 1826 2662 4053 5119 5660 5968
6875 7192 7556
5th Prize Rs.100/-
2109 2878 3568 5799 6201 6650 7679
7996 9192 9933
6th Prize Rs.50/-
0006 1319 3141 5077 6588 8000 9151
0205 1378 3244 5130 6613 8014 9346
0233 1838 3502 5241 6697 8057 9424
0264 2029 3875 5271 6792 8180 9431
0330 2326 3976 5278 6847 8215 9433
0355 2392 4305 5281 6939 8263 9491
0458 2431 4318 5503 7276 8304 9573
0584 2472 4373 5512 7283 8426 9615
0838 2750 4440 5535 7304 8723 9706
0849 2793 4605 6157 7319 8781 9855
0905 2819 4625 6192 7365 8862
0926 2831 4664 6227 7531 8920
0942 2855 4804 6389 7553 9033
0947 2968 4918 6461 7706 9043
1233 3037 4937 6529 7928 9054

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 982470
2nd Prize Rs.7000/- 37954
3rd Prize Rs.3500/-
04758 28578 32950 35496 50562
55386 81060 88793 94677 96966
4th Prize Rs.200/-
2452 4321 5124 5715 5735 5789 6998
8935 9047 9745
5th Prize Rs.100/-
0493 0957 1717 1978 2995 4382 5894
8185 8322 9396
6th Prize Rs.50/-
0046 1062 2141 3910 5413 6864 8969
0124 1065 2243 4124 5510 6942 9008
0173 1168 2444 4261 5589 7255 9052
0194 1279 2465 4413 5615 7395 9458
0209 1304 2488 4432 5709 7542 9654
0210 1332 2681 4433 5889 7846 9673
0245 1693 2770 4455 5993 7928 9716
0258 1723 2863 4634 6045 8306 9774
0278 1745 3013 4646 6047 8307 9813
0649 1838 3112 4712 6208 8376 9853
0822 1890 3187 4808 6247 8398
0876 1948 3237 4951 6261 8545
0914 2025 3243 5004 6496 8627
1046 2033 3459 5272 6664 8649
1050 2044 3892 5285 6849 8736

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:23/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 243186
2nd Prize Rs.7000/- 98428
3rd Prize Rs.3500/-
00648 02638 09326 18971 32147
50074 74679 81696 94800 97169
4th Prize Rs.200/-
0265 1628 1897 2954 3093 4909 5055
6980 7116 9657
5th Prize Rs.100/-
0234 2756 2882 4315 5087 6086 7093
9208 9452 9739
6th Prize Rs.50/-
0142 2150 4051 5363 6475 7813 9168
0193 2346 4073 5519 6584 7936 9246
0281 2511 4100 5547 6730 7975 9254
0287 2758 4152 5667 6736 8123 9288
0353 2775 4164 5812 6805 8194 9424
0409 2962 4208 5820 6854 8236 9458
0739 3012 4267 5833 6892 8291 9468
0855 3094 4368 5890 6969 8334 9634
0973 3266 4451 5904 7119 8389 9709
0991 3320 4459 5949 7241 8408 9883
1010 3698 4659 5959 7537 8465
1086 3748 4841 6097 7669 8636
1280 3870 4955 6150 7684 8643
1888 3901 5162 6172 7735 8849
2111 4026 5221 6396 7782 9052

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 347735
2nd Prize Rs.7000/- 78465
3rd Prize Rs.3500/-
03496 09206 14879 17007 56286
64275 74774 77104 80479 82551
4th Prize Rs.200/-
1466 1877 2015 2477 3161 4761 5948
7135 9323 9495
5th Prize Rs.100/-
0799 3118 3557 4070 5237 5526 6625
9388 9808 9821
6th Prize Rs.50/-
0008 1909 3492 4919 6288 7157 9023
0041 2402 3518 4951 6289 7254 9170
0202 2405 3599 5192 6432 7360 9173
0256 2572 3692 5358 6466 7482 9212
0360 2700 4050 5380 6550 7518 9241
0444 2857 4097 5421 6601 7532 9281
0490 2933 4140 5543 6629 7633 9373
0589 2968 4152 5735 6798 7702 9597
0645 3009 4164 5736 6899 7832 9619
1071 3017 4309 5925 6951 7941 9898
1119 3089 4325 5955 6966 8286
1238 3197 4326 6015 7002 8322
1309 3311 4429 6100 7003 8357
1393 3341 4546 6115 7042 8402
1846 3349 4601 6260 7141 8573

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:23/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 624697
2nd Prize Rs.7000/- 44184
3rd Prize Rs.3500/-
02236 02622 24607 30197 37114
45003 58090 84388 97516 99480
4th Prize Rs.200/-
0674 0924 2974 3662 3699 4867 7363
7605 8855 9053
5th Prize Rs.100/-
1232 1990 2101 3471 5920 6664 7213
7678 8878 9790
6th Prize Rs.50/-
0142 1424 2861 4178 5976 7853 9007
0299 1433 2869 4305 6072 7886 9024
0319 1501 2944 4500 6247 7932 9193
0351 2064 3006 4569 6273 8016 9197
0391 2269 3281 4679 6425 8124 9245
0415 2414 3347 4748 6541 8146 9247
0537 2427 3454 4865 6591 8209 9435
0667 2497 3463 4874 6786 8352 9527
0788 2537 3591 4901 6802 8370 9533
0887 2545 3628 4978 7016 8401 9783
1050 2740 3758 5025 7135 8579
1079 2766 3787 5101 7143 8660
1101 2772 3876 5199 7508 8787
1154 2801 4004 5393 7552 8864
1306 2822 4124 5781 7821 9005

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 434512
2nd Prize Rs.7000/- 67220
3rd Prize Rs.3500/-
08652 15274 22281 26778 66014
79085 80941 89593 90193 94371
4th Prize Rs.200/-
0203 0277 0705 0774 3303 3728 4293
4438 5976 8597
5th Prize Rs.100/-
0307 0914 3849 5786 6252 7158 7358
7872 7974 8205
6th Prize Rs.50/-
0317 1668 2787 4768 6049 7578 8944
0460 1875 2812 4833 6112 7597 9068
0536 1961 2955 4936 6268 7622 9142
0545 2037 3036 4960 6274 7681 9344
0598 2064 3055 5132 6285 7763 9386
0702 2226 3098 5250 6354 7766 9594
0761 2271 3116 5343 6848 7946 9774
1125 2316 3235 5522 7064 8133 9917
1217 2338 3559 5590 7196 8183 9928
1507 2358 3689 5594 7203 8215 9960
1549 2513 3773 5663 7375 8552
1568 2603 3828 5683 7415 8601
1588 2666 4000 5846 7449 8688
1611 2703 4449 5895 7528 8721
1615 2785 4763 5975 7537 8919

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:23/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 583124
2nd Prize Rs.7000/- 94542
3rd Prize Rs.3500/-
15238 15719 26644 37194 48167
48859 59982 61527 72336 83463
4th Prize Rs.200/-
0020 0030 1204 3435 3759 4301 5195
6618 7156 9930
5th Prize Rs.100/-
0402 2039 2463 2634 4306 5577 7651
7746 7747 9467
6th Prize Rs.50/-
0100 1252 2656 4793 6326 7863 9332
0199 1429 2740 4843 6454 8026 9366
0262 1497 2938 4867 6465 8041 9406
0309 1830 3098 5176 6617 8070 9476
0310 1849 3174 5280 6694 8152 9756
0356 1995 3206 5322 6951 8231 9822
0414 2083 3270 5339 6976 8341 9848
0593 2094 3323 5511 7003 8402 9876
0657 2142 3574 5584 7053 8418 9890
0707 2160 3581 5590 7206 8680 9928
0741 2166 3800 5728 7228 8712
0758 2176 3814 5786 7361 8727
0860 2413 4526 5819 7391 8870
0864 2551 4671 5855 7584 9130
1190 2596 4703 6084 7646 9204

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 193301
2nd Prize Rs.7000/- 82327
3rd Prize Rs.3500/-
14967 25789 36575 47857 58122
58973 69531 71665 82597 93564
4th Prize Rs.200/-
1835 2957 3987 5210 5394 7960 8159
8629 9258 9636
5th Prize Rs.100/-
0233 1100 7650 8424 8561 8600 9069
9316 9452 9901
6th Prize Rs.50/-
0070 1405 3334 4632 6318 7607 9411
0102 1497 3371 4711 6362 7745 9429
0322 1598 3396 4713 6387 7837 9518
0388 1827 3617 4824 6558 7948 9528
0543 1990 3854 5139 6661 8083 9532
0656 2053 3959 5225 6680 8181 9613
0693 2097 4018 5384 6866 8490 9754
0843 2117 4076 5663 6909 8640 9895
0889 2246 4081 5692 6942 8712 9924
1131 2403 4142 5780 7182 8752 9975
1225 2522 4154 5911 7316 8775
1331 2556 4163 5919 7436 8939
1348 2609 4247 6088 7457 8985
1356 2725 4346 6100 7501 9117
1360 2947 4402 6201 7540 9185



మీడియా సమావేశం నిర్వహిస్తున్న బాలానగర్ డిసిపి డి. శ్రీనివాస్, ఎస్ఓటి, లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు

# మాదకద్రవ్యాల సరఫరా ముఠా అరెస్టు

## పరారీలో మరొక నిందితుడు

## రూ.12 లక్షల విలువైన హ్యాష్ఆయిల్, బైక్, మూడు సెల్‌ఫోన్ల స్వాధీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జనవరి 23, ప్రభాతవార్త:** యువతను నిర్వీర్యంచేసే మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని ముగ్గురిని పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం బాలానగర్ డిసిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ మూసాపేట్‌కు చెందిన అంపిలి బాల్‌రాజ్ (29) శ్రీకాకుళం నుండి వచ్చి స్థిరపడ్డాడు. పలుమార్లు జైలుకు వెళ్లివచ్చాడు. ఇతడితోపాటు బోయిన్‌పల్లి సిఖ్‌విలేజ్‌కు చెందిన మాడ్గుల సతీష్ అలియాస్ సత్తిబాబు(24), బంగారి నగేశ్(28) నరసపురం నుంచి నగరానికి వచ్చి స్థిరపడ్డాడు. వీరు ముగ్గురు నరసాపురం నుండి హ్యాష్‌అయిల్ తెచ్చి విక్రయించేవారు.

అంపిలి బాల్‌రాజ్‌పై డ్రగ్స్ కేసు నమోదు కావడమే కాగా హత్య కేసులో జైలుకెళ్లి వచ్చాడు. సతీష్, నాగేశ్, నాగార్జున కలిసి ఫతేనగర్ నుంచి బాలానగర్‌కు రెండులీటర్ల హాష్‌ఆయిల్‌ను తరలిస్తుండగా సనత్‌నగర్ పోలీసులతోపాటు స్పెషల్ ఆపరేషన్‌టీం(ఎస్ఓటి) పోలీసులు నిఘావేసి అదుపులోకి తీసుకున్నారు. వీరినుండి రూ.లు.12లక్షల విలువగల రెండు లీటర్ల హ్యాష్ ఆయిల్‌ను, రూ.1200 నగదు, మూడుఫోన్లు, బైక్, సరఫరా చేసేందుకు వినియోగించే మరో 72చిన్నబాక్సులు, వాటిలో నింపేందుకు ఉపయోగపడే సిరెంజ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అంపిలి బాల్‌రాజ్, మాడ్గుల సతీష్, బాగరి నగేశ్‌లను అరెస్టుచేయగా మరో నిందితుడు నాగార్జున కోసం గాలిస్తున్నట్లు బాలానగర్ డిప్యుటీ పోలీస్ కమిషనర్ డి. శ్రీనివాసరావు తెలిపారు. బాలానగర్ పోలీసు డిప్యుటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల సరఫరాదారులపట్ల ప్రజలు అప్రమత్తంగా వుండి ఎవరిపైనైనా అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండరు ప్రకటన నం.: 2_GS_HYB_24_OT, తేది: 22.01.2024
PUB/0069

భారత రాష్ట్రపతి తరపున దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ హైదరాబాద్ డివిజన్ గతి శక్తి యూనిట్/చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా క్రింది పనులకు 13.02.2024 మ.15.00 గం. వరకు బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

**టెండర్ నం.:** 2_GS_HYB_24_OT. **పని పేరు: హైదరాబాద్, డివిజన్: గతి శక్తి: నిజామాబాద్ స్టేషన్:** నిజామాబాద్ స్టేషన్ యార్డ్‌లో ప్రస్తుతం ఉన్న యార్డ్ ఏర్పాట్లు నవీకరణ, ట్రాక్, పాయింట్‌లు మరియు క్రాసింగ్‌లు వగైరా కలిపి. **సుమారు విలువ:** రూ.1,94,61,518.19 పైసలు. **బయానా:** రూ.2,47,300.00 పైసలు.

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in. దర్శించండి

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ / గతి శక్తి
హైదరాబాద్.

టెండరు ప్రకటన నం.: 11-Mech-CRMI-TPTY-23-24, తేది: 20.01.2024
PUB/0070

దక్షిణ మధ్య రైల్వే, తిరుపతి, క్యారేజ్ రిపేర్ షాప్, చీఫ్ వర్క్ మేనేజర్ భారత రాష్ట్రపతి తరపున పేరొందిన కాంట్రాక్టర్ల నుండి దిగువ పనికి IREPS ద్వారా బహిరంగ టెండర్ కోరుతున్నారు.

**క్ర.సం.1. టెండర్ నం.:** 11-Mech-CRMI-TPTY-23-24, తేది: 20.01.2024. **పని వివరణ:** మేజర్ 3 ఐటమ్‌ల యొక్క తుప్పుకు మరమ్మతులు CRS /TPYS' వద్ద ICF డిజైన్ కన్వెన్షనల్ కోచ్‌లలో రిప్లేస్‌మెంట్ పనులు (హెడ్ స్టాక్ మోడ్యూల్ నవీకరణ: హెడ్ స్టాక్ యొక్క నవీకరణ మరియు సోల్ బార్ యొక్క నవీకరణ). **అంచనా విలువ (రూ):** రూ.33,54,047.35/- (రూపాయలు ముప్పై మూడు లక్షల యాభై నాలుగు వేల మరియు నలభై ఏడు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ (రూ): 67,100/-. టెండర్ ఫారం ధర: (రూ.): 0 (దయచేసి గమనిక రిఫర్ చేయండి: క్రింద 1) పూర్తిచేయు కాలం: 03 నెలలు పని ప్రారంభించిన తేదీ నుండి.

**గమనిక:** 1) GCC 2022 యొక్క పేరా నం.3 (భాగం-I) ప్రకారం టెండరుదారులు అందరికీ ఇ-టెండర్ ఫారాలు ఉచితంగా ఇవ్వబడతాయి. కనుక టెండర్ డాక్యుమెంట్‌లో టెండర్ డాక్యుమెంట్ ధర పేర్కొనబడలేదు.

**క్ర.సం.1. వివరణ:** టెండర్ బాక్స్ మూసివేత: **సమయం:** 11.00 గం.లు. **తేది:** 12.02.2024

A0079 — చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ (CRS), తిరుపతి

మరిన్ని టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


# కేటాయింపుల్లో రవాణా, బిసి శాఖలకు ప్రాధాన్యం ఉండాలి

## కొత్త బస్సుల కొనుగోలుకు నిధులు కేటాయించాలి

## డిప్యూటీ సిఎం భట్టికి మంత్రి పొన్నం విజ్ఞప్తి

## సచివాలయంలో బిసి, రవాణా శాఖపై బడ్జెట్ సన్నాహక సమీక్ష

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** బడ్జెట్ కేటాయింపుల్లో బీసీ, రవాణా శాఖలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని మంత్రి పొన్నం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో గతం కంటే ప్రతీ రోజు అదనంగా 9 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రవాణా, బీసీ సంక్షేమ శాఖలపై బడ్జెట్ సన్నాహక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, కార్యదర్శి జ్యోతి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ఇతర రవాణా శాఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోందనీ, రోజుకు 27 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి ఆదాయం తగ్గి వ్యయం పెరుగుతోందన్నారు. అదనంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందనీ, బ్యాంకు లోన్లు, కొత్త నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు సంబంధించిన బాండ్లు, పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి విడుదలయ్యేలా కృషి చేయాలన్నారు. సమ్మక్క సారక్క జాతర బిగ్ టాస్క్ అనీ ఈ జాతర ప్రారంభం అయ్యే లోగానే పెండింగ్ డిఏలు, బకాయిలపై ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పాలన్నారు. మరోవైపు, రవాణా శాఖపై జరిగిన సమీక్షంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం గణనీయమైన ఆర్థిక వృద్ధి సాధించిందని చెప్పారు. కొన్ని బస్సులు బయటి రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల తెలంగాణ ఆదయాన్ని కోల్పోతున్నదనీ, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని మంత్రిని కోరారు. అలాగే, ఆర్టీసీతో పాటు రవాణా శాఖ భవనాలకు సోలార్ పవర్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలనీ, అలాగే, కొత్త భవనాల నిర్మాణానికి నిధులు, ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించాల్సిన నిధులపై చర్చ జరిగింది. బీసీ గురుకులాలకు సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనీ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కల్యాణ లక్ష్మికి అదనంగా తులం బంగారం



మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రవాణా, బిసి సంక్షేమ శాఖలపై బడ్జెట్ సన్నావాక సమీక్షా సమావేశం దృశ్యం

యూజర్ చార్జీలను వాడుకోవడానికి అనుమతించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

**బిసి సంక్షేమ శాఖపై..**

అలాగే, బీసీ సంక్షేమ శాఖపై జరిగిన సమీక్షా సమావేశంలో శాఖకు గతంలో కేటాయించిన ఇస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ పథకానికి అదనంగా నిధులు కేటాయించాలనీ, కుల వృత్తులలో చదువుకున్న వారు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారనీ, వీరి ఉపాధికి అవసరమైన నిధులు కేటాయించాలని ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు.

## టిఎన్జీఒ, టిజిఒ సంఘాలకు కొత్త కమిటీలు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** టిఎన్జీఒ, టిజిఒ సంఘాలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. ఉద్యోగ సంఘాల పేరుతో గత ప్రభుత్వంలోని పెద్దలతో అంటకాగిన నేతలకు సీఎం రేవంత్ చెక్ పెట్టారు. ఉద్యోగ సంఘాల నేతలు కొందరు ఏకంగా రాజకీయ నాయకులుగా చెలామణి అయ్యారు. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను సైతం గుప్పిట్లో పెట్టుకుని పనులు చేయించుకున్నారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఉద్యోగ సంఘాల ప్రక్షాళనకు నడుం బిగించింది. టీఎన్జీవో, టీజీవోల కమిటీలను ఇప్పటికే రద్దు చేసిన ప్రభుత్వం మళ్లీ కొత్తగా సభ్యత్వం చేయించి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది.

# మే 10 నుంచి ఎంసెట్ పరీక్షలు

## ఆ నెలలోనే పూర్తికానున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లు

## రెండు రోజుల్లో పూర్తి షెడ్యూల్ ప్రకటించనున్న ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలు మే నెలలోనే పూర్తి చేయనున్నారు. అందులో భాగంగా ఎంసెట్ పరీక్షలను మే 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. కామన్ ఎంట్రన్స్‌లకు సంబంధించిన తేదిలను రెండు, మూడు రోజుల్లో ప్రకటించనున్నారు. అయితే ఎంసెట్ పేరును కూడా సెట్స్ తేదిల సమయంలోనే ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎంసెట్‌లో మెడికల్‌కి సంబంధించిన ప్రవేశాలను చేపట్టడం లేదు కాబట్టి ఎంసెట్‌లోని మెడికల్‌ను రిప్రజెంట్ చేసే అక్షరం ఎం ను తొలగించాలని ఉన్నత విద్యా మండలి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించింది.

ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన నిర్ణయం కూడా వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉన్నందున.. సీఎం తన విదేశీ పర్యటనను ముగించుకొని వచ్చిన నేపథ్యంలో ఈ రోజు, రేపు విద్యాశాఖ అధికారులతో సమావేశం అయి వీటిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఎంసెట్‌లో పేరు మారితే ఈఏపీ సెట్ గాని లేదా ఈఏపిఎ సెట్‌గా గానీ పేరు మారే అవకాశం ఉంది. గత ఏడాదిలో నిర్వహించినట్టే ఈ ఏడాదిలో మే 10, 11 తేదిల్లో అగ్రికల్చర్ పరీక్షను నిర్వహించనున్నారు.. మే 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా జేఎన్‌టీయూనే ఎంసెట్-2024 పరీక్షను నిర్వహించనుంది.

**రెండు సెట్లకు మారనున్న కన్వీనర్లు?**

గత యేడాదిలో ఎంసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ, ఎడ్ సెట్ పరీక్షను మహాత్మా గాంధీ యూనివర్సిటీ, ఈసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ, లాసెట్, పీజీలాసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ, ఐ సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ, పీజీ ఈసెట్ పరీక్షను జేఎన్‌టీయూ, సీపీజీఈటీని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. అయితే గత ఏడాదిలో నిర్వహించిన సెట్స్‌లో ఇద్దరు కన్వీనర్లు మారనున్నట్టు తెలుస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఒకరు, మేలో ఒకరు పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో రెండు సెట్లకు గతంలో ఉన్న కన్వీనర్లు కాకుండా కొత్త కన్వీనర్లను నియమించనున్నారు.

వారి పేర్లను కూడా ఇప్పటికే ఉన్నత విద్యా మండలి ప్రిపేర్ చేయగా.. నేడో, రేపో సీఎంతో జరిగే సమావేశంలో ఫైనల్ చేసి.. ఆ తరువాత ఉన్నత విద్యా మండలి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా ప్రవేశ పరీక్షలన్నీ కూడా మే నెలలోనే ముగించేలాగా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

# కోల్ ఇండియా లాభం రూ.6,800 కోట్లు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా భారీ లాభాలను ఆర్జించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని సెప్టెంబర్ త్రైమాసికంలో బొగ్గును విక్రయించడం ద్వారా భారీ లాభాలను సంపాదించింది. గత ఏడాదితో పోలిస్తే కోల్ ఇండియా లాభం 13 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. దీన్ని పురస్కరించుకుని దీపావళి కానుకగా ఇన్వెస్టర్లకు 15 శాతంకు పైగా డివిడెండ్ కూడా ప్రకటిచింది. కోల్ ఇండియా సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. గత ఏడాది త్రైమాసికంతో పోలిస్తే 12.5 శాతం వృద్ధితో 6,800 కోట్ల రూపాయలను సంపాదించింది. ఆదాయానికి సంబంధించి గత ఏడాది కంటే 10 శాతం వృద్ధితో 32,776.41 కోట్ల రూపాయలు వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు 15.25 రూపాయల చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను కోల్ ఇండియా బోర్డు సిఫార్సు చేసింది. ఇందుకు ఈ నెల 21వ తేదీని రికార్డు తేదీగా బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అదేవిధంగా ఉత్లిట 12 శాతం వృద్ధితో 8,137 కోట్ల రూపాయలకు పెరిగింది. ఆపరేటింగ్ మ ఖర్జిన్ 43 బేసిస్ పాయింట్లు పెరిగి 24.83 శాతానికి చేరకుంది. సెప్టెంబరు త్రైమాసికంలో కోల్ ఇండియా మొత్తం బొగ్గు ఉత్పత్తి 157.43 మిలియన్ టన్నులు కాగా గత ఏడాది ఇదే కాలానికి 139.23 మిలియన్ టన్నులు, త్రైమాసికం ముందు 175.48 మిలియన్ టన్నులుగా నమోదైంది. సెప్టెంబరుతో ముగిసిన ఆరు నెలల ఆదాయం ఏడాది ప్రాతిపదికన 6 శాతం పెరిగి 68,759.62 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇక వ్యయం విషయానికి వస్తే 26,000 కోట్ల రూపాయలు కాగా, ఏడాది క్రితం ఇది 23,770 కోట్ల రూపాయలుగా ఉంది.

# మధ్యాహ్న భోజనానికి రూ.97 కోట్లు విడుదల

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం డబ్బును ఖర్చు చేయడలో ఆచితూచి వ్యవహరిస్తోంది. వచ్చిన నిధులను పొదుపుగా, జగ్రత్తగా వాడుతోంది. ఖజానాకు వచ్చిన రెవెన్యూని వివిధ పథకాలకు సర్దుబాటు చేస్తోంది. ఇటీవల 2 వేల కోట్ల రూపాయను రాష్ట్ర ప్రభ్వుం అప్పు చేసింది. ఈ సొమ్ములో కొంత భాగం రైతు బంధు పథకం కింద కొందరు రైతులకు ఆర్థిక శాఖ పెట్టుబడి సాయం నిమిత్తం పంపిణీ చేసింది. తాజాగా మధ్యాహ్న భోజన పథకం కోసం 97 కోట్ల రూపాయలను విడుదల చేసింది.

# పాకిస్థాన్‌లో పార్టీ పతాకంపై గొడవ

## కన్నకొడుకును కడతేర్చిన తండ్రి!



**ఇస్లామాబాద్, జనవరి 23:** పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ముందు ఓ కుటుంబంలో పార్టీ జెండా చిచ్చు పెట్టింది. అది కాస్తా ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనకు నచ్చని పార్టీకి సంబంధించిన జెండాను ఇంటిపై ఎగుర వేసినందుకు ఓ తండ్రి తన కన్నకొడుకునే హతమార్చాడు. ఈ ఘటన పాకిస్థాన్ ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని పెషావర్ శివార్లలో ఉన్న ఓ కుటుంబంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెషావర్ శివార్లలో ఓ కుటుంబం నివాసం ఉంటోంది. తండ్రి ఎంత వద్దని చెప్పినా కొడుకు తనకు నచ్చిన పాక్ మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీకి చెందిన జెండాను ఇంటిపై ఎగురవేశాడు. దీంతో తండ్రీకొడుకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కోపోద్రిక్తుడైన తండ్రి తుపాకీతో కొడుకును కాల్చాడు. వెంటనే అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయినప్పటికీ ఫలితం లేదు. మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే కొడుకును చంపిన తండ్రి పరారీలో ఉన్నారని చెప్పారు. కొడుకును హత్య చేసిన తండ్రి కోసం వెతుకుతున్నామని పోలీసు అధికారి నసీర్ ఫరీద్ మీడియాకు వెల్లడించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.:91/2023-24/CE (GVMC)/SE(Mech)/ EE (Mech)/DB/Dt: 23.01.2024
Number of Works : 1, Legacy Qty - 2.51 Lakh M.T
Tender published Dt. : 24-01-2024, Closing Date: 07.02.2024 @ 4.00 P.M.,
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in,
O/o the S.E (Mech), Cell No.8187899151 For Commissioner


BHEL
భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
మానవ వనరుల విభాగం, రామచంద్రాపురం, హైదరాబాద్-502032
ప్రకటన నం. PTMC/2024/01
బి.హెచ్.ఇ.ఎల్,హెచ్.పి.ఇ.పి, హైదరాబాద్ వారు : ఎం.బి.బి.ఎస్ (ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీలో ఒక సంవత్సరం అనుభవంతో), మరియు స్పెషలిస్ట్ (జనరల్ సర్జన్, రేడియోలోజిస్ట్) ఉద్యోగాలలో పార్ట్ టైం మెడికల్ కన్సల్టెంట్లు (PTMC)గా నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. సంబంధిత నియామకం పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికపై ఒక సంవత్సరం వ్యవధికి మాత్రమే వర్తిస్తుంది. (ఆవశ్యకత, పనితీరును బట్టి పొడిగించబడవచ్చు.) పారితోషికం ఉద్యోగాన్ని అనుసరించి గంటల ప్రాతిపదికపై ఉంటుంది. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు, దరఖాస్తు ఫారం దాఖలు మరియు ఇతర సమాచారానికి సంబంధించిన పూర్తి వివరాలకోసం మా వెబ్‌సైట్: https://hpep.bhel.com మరియు https://careers.bhel.in పై లభించే విపరమైన ప్రకటనను పరిశీలించగలరు.

ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ
(ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
2వ మరియు 3వ అంతస్తు, ప్రగ్యాటవర్, GIFT సిటీ, గాంధీనగర్, గుజరాత్
F.No.1055/IFSCA/GAD/HR/Rec./2023-24 — జనవరి 04, 2024
ఉద్యోగ ఖాళీ ప్రకటన
భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగం క్రింద పార్లమెంట్ చట్టంచే స్థాపించబడి భారత దేశంలోని అంతర్జాతీయ ఆర్థిక సర్వీసెస్ కేంద్రాలలోని ఆర్థిక సంస్థలు మరియు ఆర్థిక సర్వీస్‌లు, ఆర్థిక ఉత్పత్తులు అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ నిర్వర్తించే చట్టబద్ధమైన ఏకీకృత క్రమబద్ధీకరణ సంస్థగా అంతర్జాతీయ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ (IFSCA) అయి ఉన్నది. ఆ అథారిటీ అర్హులైన భారతీయ పౌరుల నుండి ఈ క్రింది ఉద్యోగాన్ని ప్రత్యక్ష నియామక పద్ధతి పై భర్తీ చేయడానికి దరఖాస్తులు కోరుతోంది. ఉద్యోగ పోస్టింగ్ స్థలం GIFT సిటీ, గాంధీనగర్, గుజరాత్ అయి ఉన్నది.

| క్ర.సం. | ఉద్యోగాల పేరు | స్ట్రీమ్ | ఉద్యోగాలు | పే స్కేల్ |
|---|---|---|---|---|
| 1 | చీఫ్ జనరల్ మేనేజర్ (గ్రేడ్-F) | రిస్క్ మేనేజ్‌మెంట్ | 01 | రూ.165900-5000(4)-రూ.185900 (5 సంవత్సరాలు) |

2) పై ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టదలచిన ఆసక్తిపరులు, వివరమైన ఖాళీ ప్రకటన, సర్వీస్ ప్రయోజనాలు మరియు వయసు, విద్యార్హత మరియు అనుభవం వగైరా అర్హతా ప్రమాణాల వివరాలకు www.ifsca.gov.inకు సంప్రదించకోరుతున్నాము. ఆవశ్యకమైన డాక్యుమెంట్స్‌తో దరఖాస్తు స్వీకరించబడడానికి చివరి తేదీ పోస్టు ద్వారా 09.02.2024, సా.6.00 గం.
జనరల్ మేనేజర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్
CBC 15228/12/0005/2324






ఇతరులకు ఉదారంగా ఇచ్చిన దానినే చనిపోయిన వ్యక్తి తన పిడికిలితో తీసుకెళతాడు.

-ఎల్బర్ట్ హబ్బర్ట్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు

కుల,మత, వర్గ,లింగబేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో మన రాజ్యాంగాన్ని రూపొందించారు పెద్దలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకుతల్గో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చిపిప్పి చేస్తూ కోట్లాదిరూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది.నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. అందులోనూ ఇటీవల కాలంలో వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి.ఇటీవల దేశంలో కాల్‌మనీ వ్యవహారం అదుపు తప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. ఇది సెక్స్‌రాకెట్‌గా కూడా రూపాంతరం చెందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.పోలీసుల దర్యాప్తులో గతంలో విషయాలు పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కూడా కలుగుతున్నది. సకాలంలో చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బుల వసూళ్లలో వారు అనుసరిస్తున్న విధానాలు, ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొల్పిస్తున్నాయి. అవసరానికి డబ్బు కావాల్సిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేస్తే చాలు డబ్బు ఆగమేఘాల మీద ఫోన్‌చేసిన వారి ఇంటివద్దకు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్లు, స్టాంపు కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి నిమిషాల్లో డబ్బు ఇచ్చి అవసరమైన చోట సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుంటారు. పరిస్థితులను బట్టి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వడ్డీనినిర్ణయిస్తారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు ఇంత తొందరల్లో రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తిచెందుతారు. అవసరం అలాంటిది. ఆ తర్వాత మొదలవుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదంతో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పుతీరలేదంటే వడ్డీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలే కాదు వారు డబ్బు వసూలుకు వచ్చిపోయేందుకు అయ్యే ఖర్చును కూడా అందులో వేస్తారు. ఇలా చక్రవడ్డీలతో వ్యాపారం చేసుకునే వ్యాపారులగూర్చి గతంలో విన్నాం, కన్నాం. ఇటీవల బయటపడుతున్న వ్యవహారాలు మరో అడుగు ముందుకు పడుతున్నాయి. సమయానికి డబ్బు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నవారిలో కొందరిని భయపెట్టి, బెదిరించి లైంగిక దాడులకు పాల్పడి అవి సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెలువడుతున్న ఆరోపణలకు పోలీసుల దర్యాప్తులో వెలుగుచూస్తున్న విషయాలు బలం చేకూరుస్తున్నాయి. ఈ కాల్‌మనీ వ్యవహారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినది కాదు.ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది.ఈ కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు ఛిద్రమైపోతున్నాయి. ఇన్నేళ్లుగా విచ్చలవిడిగా జరుగుతున్నా బాధితులు ఫిర్యాదులు చేయడానికి అంతగా ముందుకు రావడం లేదు. ఇందుకు కారణం అధికారులపైన పాలకులపైన విశ్వాసం లేకపోవడమే. ఫిర్యాదులు చేయడంవల్ల ఒరిగేదేమీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపుఅడుగులు వేయ నీయడం లేదు. ఈ కేసులే కాదు.ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక బలవంతంగా తనువు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి ఇష్టపడడం లేదు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగంచేస్తున్న ఒక మహిళ అవమానాలు, వేధింపులు భరించలేక నిండు జీవితాన్ని బలి తీసుకున్నది. పోని ధైర్యంచేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా ఉన్నారు. మమ్మల్ని అడిగి డబ్బు తీసుకున్నారా? డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవరానికి తీసుకున్నావు కదా? అంటూ కొందరు పోలీసు అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా ఎంతవరకు రుజువు అవుతాయని చెప్పలేని పరిస్థితి. చాలా కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అందుకే ధైర్యం పెరిగిపోతున్నది. బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బును పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఇలా ఎన్నో జరుగుతు న్నాయి. కాల్‌మనీ ఉదంతాల్లో కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఏదోరకంగా డబ్బు సంపాదించ గలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ కాల్‌మనీ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ అప్పులు ఇవ్వడం ఇష్టానుసారంగా వడ్డీలు వసూలు చేయడం లాంటివి ఏదో రహస్యంగా జరగడం లేదు. బహిరంగంగానే జరుగుతున్నాయి. పోలీసులకు కూడా తెలియంది కాదు. ఇప్పటికైనా పాలకులు ఈ అరాచకాలను కూకటి వేళ్లతో పెకిలించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

జీవితంలో తృప్తి పడటం నేర్చుకున్న వ్యక్తి ఎన్నడూ విచారానికి గురికాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



ఐరియట్

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## సాకారమైన శతాబ్దాల నిరీక్షణ

శ్రీరామ మందిరం లేని గ్రామం దేశంలో లేదంటే అతిశయోక్తికాదు.భారతదేశం ఆలయాలకు పుట్టినిల్లు. పుణ్యక్షేత్రాలకు దివ్వధామం. అటువంటి నేలపై నడయాడిన శ్రీరామచంద్రుని జన్మస్థలమైన అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగి బాల రామునికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. ఆ ప్రత్యక్ష క్షణాలను వీక్షించి దేశం పులకించిపోయింది. బాలరాముని రూపం చూడడానికి కళ్లు చాలడం లేదు. మందిరనిర్మాణంపై దశాబ్దాలుగా న్యాయస్థానాల్లో నలుగుతున్న వివాదాలను సుప్రీంకోర్టు పరిష్కరించింది. ప్రధాని నరేంద్రమోడీ ప్రాణప్రతిష్ఠ ప్రక్రియలో భక్తిశ్రద్ధలు, చిత్తశుద్ధి చూపడమే కాక ఆలయ నిర్మాణ జాప్యానికి రాముని క్షమించమనిప్రజల మనసుదోచుకున్నారు.మంచి రవాణా సౌకర్యంకలిగిన అయోధ్య భవిష్యత్తులో గొప్ప పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది అనడటంలో అతిశయోక్తికాదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రాక్షసక్రీడ జూదం

జూదాన్ని వదిలించుకోకపోతే మనవాళి కోరి కోరి పతనావస్థను కొనితెచ్చుకున్నట్లే. ఒక విధంగా చెప్పాలంటే జూదం అనేది మన జీవితాలకు ఓ మరణదండన వంటిది. పొరపాటునజూదంఅనే ఉచ్చులోచిక్కుకున్నామంటే మన బతుకులు ఇక కుక్కలు చింపిన విస్తరే. అటు డబ్బు గుల్ల, ఇటు కీర్తి ప్రతిష్టలు మసకబారడం తథ్యం. జూదం మానవాళిపాలిట ఓ నరకరూపం. ఒక్కసారి జూదానికి బానిసలు అయ్యామో మన బతుకులు ఒక అరణ్యరోదనే. జూదం అనేది ఓ పైశాచిక వ్యసనం. జూదం మన కుటుంబాలలో నిప్పులు పోసే ఓ రాక్షస క్రీడ.జూదం అంటే కోడిపందాలు కావొచ్చు, క్రికెట్ బెట్టింగ్స్ కావొచ్చు.ప్లేయింగ్‌కార్డ్స్,రమ్మీ ఆడటం కావొచ్చు. జూదం జోలికి వెళ్లని వాడి జీవితం ధన్యం.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## గోనె సంచుల కుంభకోణం

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పరిధిలో సివిల్ సప్లైశాఖ ఆధ్వర్యంలో ఉన్న ఒకప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో గతంలో గోనెసంచుల అవినీతి జరిగింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగింది. అట్టి వారిపై ప్రభుత్వం సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి ప్రజలకు రైతులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## రైతన్న దశ మారేదెప్పుడు

యావత్ దేశానికి పట్టెడు అన్నం పెట్టేవాడు రైతన్న. అయితే నిత్యం వ్యవసాయరంగంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏటికిఎదురీతూనే ఉంటాడు. కర్షుడి చావుకి సవాలక్ష కారణాలు ఉన్నట్లు దేశంలోని చిన్న,సన్నకారు రైతులు అంతగా రాణించలేకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులోప్రధానమైనవి వ్యవసాయ కూలీల రోజు వేతనాలు రోజురోజుకు అంతకంతకు పెరిగిపోవడం, ఎన్నో వ్యయప్రయాసలాకోర్చి తాను పండించిన పంటకు గిట్టుబాటుధర లేకపోవడం, పేదరికం మూలాన తమపొలంపై పెట్టుబడులు పెట్టలేకపోవడం, తాము పంటలకు వేసే మందులు, తమపొలంలో విత్తనాలు విత్తే సమయంలో వాటి ధరలు విపరీతంగా ఉండటం, విత్తనాలు కొనడానికి పోతే కొరివి అమ్మడానికి పోతే అడవి. ఎన్నో కారణాలతో ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు తమ వ్యవసాయ రంగంలో విజయవంతమైన వ్యక్తులుగా నిలువలేకపోతున్నారు.

-బి.మధుపాళి, బేతంచెర్ల

## చర్యలు చేపట్టాలి

భారతీయ రైల్వేలో ఇదివరకు మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగితే, మొన్నీమధ్య సిగ్నలింగ్ వ్యవస్థల వైఫల్యం కూడా తోడయి రైలు ప్రయాణం గాలిలో దీపంలా మారింది. రైల్వేలో ఇటీవల కాలంలో సిగ్నలింగ్ వ్యవస్థ అంతా ఆటోమేటిక్‌గా మారింది. గతంలో మాన్యువల్‌గా ఉన్నదానిని ఆటోమేటిక్‌గా మార్చి,సమయపాలనను పెంచటం బాగానే ఉన్నా, ఆటోమేటిక్‌గా మారిన సిగ్నలింగ్ వ్యవస్థను నిపుణులైన వారు నిత్యం పర్యవేక్షించాలి. రైల్వే ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు పద్ధతిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకుంటున్నారని, కాంట్రాక్టు ఉద్యోగులకు సరైన శిక్షణ ఉండటం లేదని అనేకులు అంటున్నారు. రైల్వేలో భద్రత డొల్లగా మార్చి, రైల్వేలో భద్రతని ప్రశ్నార్థకం చేయక, అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో,ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యంవైపు వెళ్లడంలేదు.విశాఖ కెజిహెచ్‌లో ఇవిఉన్నా నామమాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడంలేదు. ప్రైవేట్ హోమియో, ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చట్టాల్లోనే బాలికల రక్షణ!

**సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతంచేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు,జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.**



రామకిష్టయ్య సంగనభట్ల

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేధింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్యసంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది.వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008నుంచి దీన్ని యేటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం,విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజు అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక 'బేటీ బచావో బేటీ పడావో' స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించడానికి జరుపుకుంటారు.బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాధాన్యత, భాగస్వామ్యం గురించి అవగాహన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజకీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యులు. సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవుతున్నది. ఇటీవలకాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతోసహా ఆధునికతవైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం. చిన్న వయసులోనే ముద్రపడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు




నేడు జాతీయ బాలికా దినోత్సవం

కీలకపాత్ర పోషిస్తున్నట్లు తేలింది.నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడం లేదు. సమాజంలో అమ్మాయిలు,మహిళలకు రక్షణ కరవవుతున్నది.ఎంతోమంది ఆడపిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవుతున్నారు.ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణహత్యలు. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణహత్యలు నివారణ కోసం 1994లోనే చట్టంతెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలులేవు. దేశంలో నానాటికీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతూనే ఉంది. ఇది ఇలా కొనసాగితే చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇదేకాక ప్రపంచంలో జరుగుతున్న బాల్యవివాహాల్లో 40 శాతంపైగా భారతదేశంలోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది. ఇప్పటికీ అధిక రాష్ట్రాల్లో 40 శాతానికిపైగా పదోతరగతి కంటే ముందే బడి మానివేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడం లేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారతదేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం ఉన్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగుపెడుతున్నారు. బాలికల సంఖ్య 41శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ,అందుబాటులో పూర్తిస్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణమించింది.పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికలసంఖ్య దేశంలో దాదాపు డెబ్భైశాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. మహిళా కార్మికశక్తి, వారి ఆదాయం, అక్షరాస్యతస్థాయి, జననాల విషయం,తదితర అంశాల్లో అధమస్థాయిలో ఉన్న 20దేశాల్లో మనదేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషుల కన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో,చదువులో మొదలుకుని ఆటలదాకా రాణిస్తున్నారు.పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కరించబడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులోఉంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభైశాతానికిపైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది.సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి.స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితోపాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాటపడతాయి అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచుకోవాలి.కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు, జీవిత వాస్తవాలను గురించి తెలుసుకోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్‌యాక్ట్ 2006, వరకట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందాలి. జీవితంలో అన్నిసవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లాలి.

# గాజాలో మారణకాండ ఆగేదెలా?

డి.జె.మోహన్‌రావు

అన్ని యుద్ధాలలో ఎక్కువగా బాధపడేదిపిల్లలే. యుద్ధాలకు కూడా నియమాలు ఉంటాయి. అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం ఏ పిల్లవాడు కూడా అవసరమైన సేవలకు మానవతా దృక్పథానికి దూరం కాకూడదు. సాయుధ పోరాటంలో ఏ పిల్లవాడిని బందీగా ఉంచకూడదు. ఏ విధంగానూ వారిని యుద్ధంలో భాగస్వామ్యం చేయకూడదు. వారిని సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. ఆస్పత్రులు, పాఠశాల మీద బాంబుదాడులు చేపట్టకూడదు. వీటికి విరుద్ధంగా గాజాలో ఇజ్రాయిల్ ప్రవర్తిస్తుంది. ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని దాడులకు ప్రతిస్పందనగా గాజాపై దాడులు మొదలయ్యాయి. గాజా స్ట్రిప్‌లో పెరుగుతున్న శత్రుత్వాలు పిల్లలు, కుటుంబాలపై విపత్కర ప్రభావాన్ని చూపుతున్నాయి. పిల్లలు ప్రమాదకర స్థాయిలో చనిపోతున్నారు. వేలాది మంది మరణించారు. వేలాది మంది గాయపడ్డారు.గాజాస్ట్రిప్‌లో 19 లక్షలకుపైగా నప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని అంచనా వేయబడింది. వారిలో సగంమంది పిల్లలే. వారికి తగినంత నీరు,ఆహారం, మందులు అందుబాటులోలేవు.వారి గృహాలు నాశనం చేయబడ్డాయి. వారి కుటుంబాలు చీలిపోయాయి. తల్లులు ప్రసవించే ముందు, ప్రసవ సమయంలో, తరువాత తగిన వైద్య సంరక్షణ, పోషకాహారం,రక్షణను పొందడంలో అనూహ్యమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛమైన నీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచే అవకాశం లేకపోవడంతో గాజాలో హెపటైటిస్-ఎ అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా సమాచారం ప్రకారం సగటున 500 మంది ఒకే టాయిలెట్‌ను వాడుతున్నారు. రెండువేల మందికిపైగా ప్రజలు ఒకే షవర్‌ని ఉపయోగించుతున్నారు. ఇది వ్యాధివ్యాప్తి చెందే ప్రమాదాన్ని పెంచుతుంది. ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో అతిసారం కేసులు 2023 చివరి మూడు నెలల్లో నమోదైన కేసుల సంఖ్య 2022లో అదే కాలంలో వచ్చిన కేసుల కంటే 26 రెట్లు ఎక్కువగా నమోదయ్యాయి. బలహీనంగా ఉన్న తల్లులు వారి నవజాత శిశువులకు పాలివ్వలేని పరిస్థితి గాజాలో ఉంది.యుద్ధం ప్రారంభమైన 105రోజుల నుండి ఆగకుండా బాంబుదాడులు, స్థానభ్రంశం నేరుగా నవజాత శిశువులపై ప్రభావం చూపుతుంది.ఫలితంగా పోషకాహారలోపం, ఇతర ఆరోగ్య సమస్యలు అధికం అవుతున్నాయి.రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసుఉన్న సుమారు 1,35,000 మంది పిల్లలు ఈ రోజు తీవ్రమైన పోషకాహార లోపానికి గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. తాత్కాలిక ఆశ్రయాలు, పేవలమైన పోషణ, అసురక్షిత నీరు వంటి అమానవీయ పరిస్థితులు కనబడుతున్నాయి.గాజాలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం దాదాపు 25వేల మంది మరణించినట్లు నివేదించబడిన నివేదికలపై యుయన్ మానవ హక్కుల కార్యాలయం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఇందులో 70 శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నారు.కనీసం మరో 61,500 మంది గాయపడ్డారు.ఇంకా అనేక వేలమంది శిథిలాల కింద ఉన్నారు. ఖాన్ యూనిస్‌లోని నాజర్ మెడికల్ కాంప్లెక్స్‌లో యుద్ధానికి ముందు ఉన్న వైద్యులు 24 మందితో పోలిస్తే ఇప్పుడు కేవలం ఇద్దరు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఇంటెన్సివ్ కేర్ పడకలు 45 నుండి 14కి తగ్గాయి. ప్రారంభంలో ఉన్న 20 మంది నర్సులలో నలుగురు మాత్రమే అందుబాటులో ఉన్నారు.ప్లాస్టిక్ సంచులతో తయారు చేయబడిన గుడారాలను ఉంచడానికి పురుషులు, పిల్లలు ఇటుకల కోసం తవ్వేస్థితి. భారీ మానవ హక్కులసంక్షోభం, పెద్ద మానవ నిర్మిత మానవతా విపత్తుగా మారింది. ఇది గాజాకు రక్షణ ప్రతిస్పందనతోసహా మానవతా సహాయాన్ని అత్యవసరంగా పెంచవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. గాజాలో అత్యంత దుర్బలమైన మహిళలు, పిల్లలకు సహాయం చేయడానికి యునిసెఫ్ పాల సప్లిమెంట్లను అందచేస్తూనేఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు హైఎనర్జీ బిస్కెట్లు, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలకు సూక్ష్మపోషక సప్లిమెంటేషన్‌తోటు ఇతర నిత్యావసరాలతోపాటు అవసరమైన పోషకాహారాన్ని అందిస్తుంది. ఆశ్రయాలకు నీటిట్రక్కింగ్,బాటిల్డ్ వాటర్ పంపిణీకి మద్దతిస్తుంది. నీటి కంటైనర్లు, నీటి శుద్ధీకరణ కోసం క్లోరిన్ మాత్రలు, నీటి బావులు, డీశాలినేషన్ ప్లాంట్లు, ట్రక్కింగ్ కోసం ఇంధనాన్ని అందించడం,కుటుంబ పరిశుభ్రత కిట్‌లు, వందల వేల సబ్బుబార్‌లను పంపిణీ చేయడం చేస్తుంది. ఆస్పత్రులు,ఆరోగ్య సదుపాయాలకు అత్యవసరవైద్య సామాగ్రిని అందచేయడం,నవజాత శిశువులకు సామాగ్రి, నర్సుల కోసం వైద్యకిట్‌లు, మందులను అందచేస్తుంది. శీతాకాలం గాజా స్ట్రిప్‌పై ప్రభావం చూపుతుంది. కాబట్టి దుప్పట్లు, గుడారాలు, వెచ్చని దుస్తులను అందించడంపై దృష్టి సారించింది. ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అత్యంత హాని కలిగి ఉండే కుటుంబాలకు నగదును అందిస్తుంది.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలైనా కాకముందే దావోస్‌లో జరిగిన 54వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యుఇఎఫ్) నిర్వహించిన సదస్సులో పాల్గొని వివిధ వ్యాపార సంస్థలతో దరిదాపు 40వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోవడం చూస్తుంటే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికివచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకుండా ఒడిసి పట్టుకోవాలనేఆకాంక్ష కొత్త ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనిపిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ప్రభుత్వ పెట్టుబడిదారులతో ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్ కేంద్రంగా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుని తమ రాష్ట్రంలోకి దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక అవకాశంగా ప్రభుత్వాలు ఉపయోగించుకుంటాయి. తెలంగాణ లాంటి కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు శీఘ్ర అభివృద్ధి కోసం పెట్టుబడుల ఆకర్షణ కోసం ప్రారంభం నుండి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులను ఉపయోగించుకుంటున్నాయి. భారతదేశంలో సరళీకరణ, ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, పూణె, కోల్‌కతాలతోపాటు హైదరాబాద్ కూడా పెట్టుబడులకి బహుళజాతి సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా నిలబడింది. కాబట్టే అమెజాన్ లాంటి అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారనే విషయాన్ని గమనించాలి. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ సదస్సుని ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని భావించి ఇన్వెస్ట్ ఇన్ తెలంగాణ పేరుతో తెలంగాణ పెవిలియన్‌నీ ఏర్పాటు చేసింది. దావోస్ సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖమంత్రి ప్రభుత్వ ప్రతినిధులు మొదటి రోజే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యక్షుడు బ్రెండ్‌బోర్గేతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలను ఇవ్వటం వలన 2023లో దావోస్‌లో నిర్వహించిన 53వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో 21వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకోగలిగితే ఈ సదస్సులో మాత్రం గతంలో కంటే రెట్టింపుగా 40,252 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు తెలంగాణ ప్రభుత్వం



చేసుకోగలిగింది. అదాని జిందాల్, గోద్రేజ్ టాటా, గోడి ఇండియా వెబ్‌వర్క్స్ ఉబర్ క్యా సెంట్రియా ఆరాజన్ లైఫ్ సైన్సెస్ అంబుజా లాంటి సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నాయి.అదాని గ్రీన్ ఎనర్జీ సమీకృత నైపుణ్య శిక్షణ కేంద్రాలు స్కిల్ వర్సిటీకి 12,400 కోట్ల రూపాయలు జిందాల్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు 9,000 కోట్ల రూపాయలు, గోడి ఇండియా బ్యాటరీ సెల్ తయారీ పరిశ్రమలకి 8000 కోట్ల రూపాయలు, వెబ్‌వర్క్స్ డేటా సెంటర్‌కి 5,200 కోట్ల రూపాయలు ఆరాజైన్ లైఫ్ సైన్సెస్‌కి రెండువేల కోట్ల రూపాయలు,టాటా సంస్థ ఐటిఐలలో సాంకేతిక నైపుణ్య శిక్షణకి 1500 కోట్ల రూపాయలు, అంబుజా సిమెంట్స్ 1400కోట్ల రూపాయలు,గోద్రేజ్ 1000 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులతో దరిదాపు 30 నుండి 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం ఒప్పందాలలో తెలంగాణ రాష్ట్రంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సి4ఐఆర్)ని ఫిబ్రవరి 28లో జరిగే బయో ఏషియా సదస్సులో భాగంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే ఒప్పందంగానే చెప్పాలి. ఇప్పటికే ఫార్మా రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఈ సెంటర్ ఏర్పాటుతో తెలంగాణ ఆసియాలోనే జీవవైద్య శాస్త్ర కేంద్రంగా మారబోతుంది. ప్రపంచంలో 19వ సెంటర్‌గా హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ సెంటర్ హెల్త్‌కేర్ లైఫ్ సైన్సెస్ రంగంలో లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తితో నడిచే మొదటి సెంటర్‌గా నిలవబోతుంది. సాంకేతిక ఆధారిత ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకి ఆరోగ్య రంగంలో ఒక మణిహారంగా నిలవబోతుంది. సదస్సులో జరిగిన ఒప్పందాలపై వస్తున్న రాజకీయ విమర్శలు ఆక్షేపణీయం. ప్రపంచ కుబేరులలో 12వస్థానంలో దేశంలో మొదటిస్థానంలో ఉన్న అదాని లాంటి వ్యాపారవేత్త పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి అవసరమే. పార్టీలు రాజకీయపరమైన విమర్శలు చేస్తాయి. కానీ పెట్టుబడులు రాష్ట్రవిశాల ప్రయోజనాల దృష్ట్యానే చూడాలి. పెట్టుబడులకు సంబంధించిన విషయాలను రాజకీయాలకు అతీతంగా చూడాలే కానీ ఫ్రెండ్లీ విధానాన్ని దెబ్బతీసే విధంగా రాజకీయ విమర్శలు ఉండడం రాష్ట్రానికి ప్రజలకు మంచిదికాదు. భవిష్యత్తులో పెట్టుబడుల ఆకర్షణలో గుజరాత్ మహారాష్ట్ర కర్ణాటకను అధిగమించాలని ప్రభుత్వం ఆ విధమైన పెట్టుబడుల ఆకర్షణీయ విధానాలను రూపొందించుకోవాలని ఆశిద్దాం.

# భక్తజన సందోహంగా అయోధ్యాపురి

## బాలరాముడిని దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు



**అయోధ్య, జనవరి23:** శ్రీరామ జన్మభూమి అయోధ్యాపురి భక్తజనసందోహంగా మారింది. వంద యేళ్లుగా ఎదురు చూస్తున్న కోట్లాది మంది భారతీయుల కల సాకారమవుతూ అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి రూపంలో శ్రీరాముడు కొలువుదీరిన విషయం తెలిసిందే. దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన విషయం తెలిసిందే. దీంతో నేటినుంచి శ్రీరాముడి దర్శనానికి సాధారణ భక్తులకు అనుమతిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవ్యమైన రామ మందిరంలో దివ్యమైన అవతారంలో కొలువుదీరిన శ్రీరాముడిని చూసేందుకు భక్తులు రామాలయానికి పోటెత్తారు. భక్తులు తెల్లవారు జామున 3 గంటలకే మందిరం వద్దకు చేరుకోగా ఉదయం 7 గంటల నుంచి ఆలయంలోకి అనుమతిస్తున్నారు. ఇక మొదటిరోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఇప్పటి వరకు 2.5లక్షల నుంచి 5 లక్షల మంది భక్తులు రామ్ లల్లాను దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 3 లక్షల మంది దర్శనం కోసం వేచి ఉన్నట్లు చెప్పారు. భక్తులకు నిరంతరం రాములోరి దర్శనభాగ్యం కల్పించేందుకు స్థానిక యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు బాలరాముడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఈక్రమంలో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. రద్దీని అదుపుచేసేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో రాములోరి దర్శనానికి సమయం పడుతుండటంతో భక్తులు సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని తోసుకుంటూ ఆలయంలోకి దూసుకెళుతున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. అయితే ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సామాన్యులను స్వామివారి దర్శనానికి మంగళవారం నుంచి అనుమతిస్తామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ముందే ప్రకటించింది. దీంతో భక్తులు సోమవారం అర్ధరాత్రి నుంచి మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున బలగాలను మోహరించింది. దర్శనం, హారతి వేళల వివరాలను ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే ఆ సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలలి. మొబైల్ నెంబరుతో సైన్ ఇన్ అయి ఒటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి నమోదు చేయాలి. ఆతర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని, పాస్ కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్ తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.





అయోధ్యలో భక్తుల రద్దీని ఏరియల్ సర్వే చేస్తున్న యుపి సిఎం ఆదిత్యనాథ్

# అయోధ్య రామయ్య.. ఇక 'బాలక్ రామ్'గా దర్శనం



**అయోధ్య, జనవరి 23:** శతాబ్దాల స్వప్నం సాకారమై అయోధ్యలోని నవ నిర్మిత భవ్య మందిరంలో రామయ్య కొలువుదీరాడు. ప్రధాని చేతులమీదుగా గర్భగుడిలో శాస్త్రోక్తంగా జరిగిన ప్రాణ ప్రతిష్ఠ వేడుక చూసి భక్తజనం పులకించిపోయింది. అయితే ఈ ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన రామ్‌లల్లాను ఇకపై 'బాలక్ రామ్'గా పిలవనున్నారు. ఈ మేరకు ట్రస్ట్ పూజారి అరుణ్ దీక్షిత వెల్లడించారు. జనవరి 22న ప్రతిష్ఠించిన శ్రీరాముడి విగ్రహానికి బాలక్‌రామ్‌గా పేరు పెట్టాం. అయోధ్యలో కొలువుదీరిన రామచంద్రమూర్తి ఐదేళ్ల పసిబాలుడిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అందుకే ఈ పేరును నిర్ణయించాం. ఇకపై ఈ ఆలయాన్ని బాలక్ రామ్ మందిరంగా పిలుస్తాం అని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శనానికి సామాన్య భక్తులను అనుమతించారు. ఇక, ప్రాణప్రతిష్ఠ పూర్తవడంతో హారతి వేళలు, పూజా కార్యక్రమాల్లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిసింది. రోజుకు ఆరుసార్లు హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ట్రస్ట్‌కు చెందిన ఆచార్య మిథిలేశ్‌నందిని శరణ్ తెలిపారు. ప్రతిరోజు మంగళ, శ్రింగార, భోగ, ఉతపన్, సంధ్యా, శయన హారతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూరి, కూరతో పాటు రబ్‌డీ, ఖీర్, పాలు, పండ్లు, పాలతో చేసిన స్వీట్లను నైవేద్యంగా సమర్పించనున్నారు. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపు, శుక్రవారం గోధుమ, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాల్లో బాలక్‌రామ్ దర్శనం ఇవ్వనున్నారు.

# గువాహాతిలోకి రాకుండా రాహుల్ యాత్ర నిలిపివేత

## బారికేడ్లు ధ్వంసంచేయడంతో లాఠీఛార్జి: యాత్రకు భయపడి సిఎం ఆదేశాలిస్తున్నారని రాహుల్ ఆరోపణ

**గువాహతి, జనవరి 23:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ్‌యాత్రను అస్సోంలోని గువాహతి నగరంలోకి ప్రవేశించకుండా నిలిపివేసారు. దీనితో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లను ధ్వంసంచేసి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. దీనితో పోలీసులు లాఠీఛార్జి చేసి కాంగ్రెస్ కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ సంఘటనలో అసోం కాంగ్రెస్ అధనయక్షుడు భూపేన్‌బోరాతో సహా మరికొందరికి గాయాలయ్యాయి. అస్సాం ముఖ్యమంత్రి చేస్తున్న నిర్వాకానికి కాంగ్రెస్ నిర్వహిస్తున్న యాత్రకే మేలు చేస్తుందని అన్నారు. మరోసారి తాను ఇప్పటికీ చెపుతున్నానని, అసోం ముఖ్యమంత్రి అంత అవినీతిపరుడు మరొకరులేరని పేర్కొన్నారు. యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే గువాహతిలో ముఖ్యమంత్రి కావాలనే శాంతిభద్రతల సాకుతో నిలిపివేసేందుకు లాఠీఛార్జిచేయించారని ఆరోపించారు. అలాగే ప్రజలను రెచ్చగొడుతున్నారని రాహుల్‌గాంధీపై కేసునమోదు చేయాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పోలీసులను ఆదేశించారు. అస్సోం సంస్కృతిలో ఇలాంటివి లేనేలేవని, ఎంతో శాంతియుత రాష్ట్రంలో రాహుల్ చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నక్సలైట్ జిమ్మిక్కులు ఇక్కడ పనిచేయవని ఇప్పటికే రాష్ట్ర డిజిపికి కేసులు నమోదుచేయాలని ఆదేశాలు జారీ చేసామని, ఇందుకు సంబంధించి యాత్రలో ఉన్న ఫుటేజిని కీలకంగా వినియోగించాలని అన్నారు. అంతకుముందు ఐదువేలమందికిపైగా కాంగ్రెస్ కార్యకర్తలు గువాహతిలోకి ప్రవేశించారు. భారత్ జోడో న్యాయ్‌యాత్రను మంగళవారంనుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనితో పార్టీ వర్కర్లు పోలీసులు అధికారులతో ఘర్షణకు దిగారు. బారికేడ్లను ధ్వంసం చేయడంతో పోలీసులు లాఠీఛార్జికి దిగారు. బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఇదే రూటును ఎంచుకున్నారని, ఇపుడు మమ్మల్ని ఆ రూటులో వెళ్లనీయడంలేదన్నారు. మేం బలహీనులమని అనుకోవద్దని, అడ్డంకులను విరగ్గొడతామని అన్నారు. మా కార్యకర్తలు సింహాల్లా గర్జిస్తారని అన్నారు. యూనివర్సిటీలో నా కార్యనరకమాన్ని రద్దుచేసారని, కానీ విద్యార్థులు నా ప్రసంగం వినేందుకు వచ్చారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడరని అన్నారు. పోలీసులు సైతం తన ప్రసంగానికి చప్పట్లు చరిచారని గుర్తు చేసారు. అస్సాం ఎఐసిసి ఇన్‌ఛార్జి జితేంద్రసింగ్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేమే గెలిచామన్నారు. ఆ తర్వాత రాహుల్ యాత్ర రింగ్‌రోడ్డు వైపునకు దారి తీసింది. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు యాత్రను గువాహతి నగరంలోకి అనుమతించవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసారు. కాంగ్రెస్ నేతలు మాత్రం కావాలనే యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. హోం మంత్రి అమిత్‌షా, సీఎం హిమంత బిశ్వశర్మల ఆదేశాలతోనే తన యూనివర్సిటీ కార్యక్రమం రద్దు చేసారని రాహుల్ సైతం ఆరోపించారు. మేఘాలయ అస్సాం సరిహద్దుల్లో ఉన్న క్వీన్స్ హోటల్‌లో ఎన్ఇసిసి సమావేశంలో రాహుల్ పాల్గొన్నారు. అస్సాంలోని బిష్ణుపూర్ చేరికతో యాత్ర పదిరోజులు పూర్తి చేసినట్లవుతుంది.



# బాలరాముడి విగ్రహానికి ఉపయోగించిన కృష్ణశిల వయసెంత?

**న్యూఢిల్లీ, జనవరి 23:** అయోధ్యలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహాన్ని కృష్ణశిలతో చెక్కిన విషయం తెలిసిందే. ఆ శిల వయసు ఎంతో తెలుసా? ఆ బ్లాక్ గ్రానైట్ సుమారు 250 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడింది. బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ డైరెక్టర్ హెచ్‌ఎస్ వెంకటేశ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆ కృష్ణశిలపై 51 ఇంచుల ఎత్తయిన బాలరాముడిని శిల్పి యోగిరాజ్ అద్భుతంగా చెక్కాడు. ఫిజియో మెకానికల్ పద్ధతి ఆధారంగా కృష్ణశిలపై పరీక్ష నిర్వహించినట్లు వెంకటేశ్ చెప్పారు. భారత్‌లో నిర్మించే డ్యామ్‌లు, న్యూక్లియర్ ప్లాంట్లకు కావాల్సిన రాళ్లను ఎన్ఐఆర్ఎం సంస్థే టెస్టింగ్ చేసింది. ఆ నల్లటి గ్రానైట్ చాలా కాలం మన్నికగా ఉంటుందన్నారు. ఎటువంటి వాతావరణాన్నైనా తట్టుకుంటుందన్నారు. భారత ఉపఖండంలో తక్కువ ఉష్ణోగ్రతల్లోనూ వేల సంవత్సరాల పాటు ఆ రాయి పదిలంగా ఉంటుందని వెంకటేశ్ తెలిపారు. అయితే భూమి ఏర్పడిన సమయంలో ఉద్భవించిన లావా చట్టబడిన తర్వాత ఇలా భారీ శిలలుగా మారుతాయని ఆయన అన్నారు. నల్ల గ్రానైట్ చాలా గట్టిగా ఉంటుందన్నారు. అయోధ్య రాముడి కోసం ఉపయోగించిన కృష్ణశిలను కర్ణాటకలోని మైసూరు జిల్లాలో ఉన్న జయపుర గ్రామం గ్రానైట్ గనుల నుంచి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో హైక్వాలిటీ గ్రానైట్లు ఉంటాయి. విగ్రహం కోసం వాడిన గ్రానైట్ ప్రీ కాంబ్రియన్ యుగానికి చెందినట్లుగా భావిస్తున్నారు. దాదాపు 400 కోట్ల యేళ్ల క్రితమే ఆ రాళ్లు ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. శాస్త్రవేత్త ప్రకారం భూమి సుమారు 450 కోట్ల యేళ్ల క్రితం ఏర్పడిన విషయం తెలిసిందే. అంటే అయోధ్య రాముడి విగ్రహం కోసం దాదాపు భూమి వయసులో సగం వయసు ఉన్న శిలను ఎంపిక చేసుకున్నట్లు భావిస్తున్నారు. నల్ల గ్రానైట్‌లో ఉన్న గుణాల వల్ల ఆ శిలను ఎలాగైనా చెక్కవచ్చు అని డాక్టర్ వెంకటేశ్ తెలిపారు. ఆ శిలలో సాంద్రత ఎక్కువగా ఉంటుందని, రంధ్రాలు పడే అవకావం చాలా తక్కువ అని, అలాంటి గుణాల వల్ల ఆ రాయిలో పగుళ్లు రావడం తక్కువేనని ఆయన తెలిపారు. బ్లాక్ గ్రానైట్ నీటిని పీల్చదు అని, అది కార్బన్‌తో కూడా రియాక్ట్ కాదని ఆయన అన్నారు.

కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయం కోసం సంప్రదాయ ఆర్కిటెక్చరల్ డిజైన్లు, అత్యుత్తమ క్వాలిటీ శిలలను వాడామని, ఆధునిక శాస్త్రం, ఇంజినీరింగ్ విధానాల ద్వారా ఆ శిలలను మరింత మన్నికగా ఉండే రీతిలో ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. దాదాపు వెయ్యేళ్లు చెక్కుచెదరకుండా ఉండే రీతిలో ఆలయాన్ని నిర్మించినట్లు వెల్లడించారు.



# మహువా మిత్రునికి కూడా సిబిఐ నోటీసులు!

**న్యూఢిల్లీ,జనవరి 23:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారంటూ టీఎంసీనేత మహువా మొయిత్రాపై ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె మాజీ మిత్రుడు జై అనంత్ డెహ్రాడ్రాయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ సమన్లు ఇచ్చింది. జనవరి 25 ప్రశ్నించనుంది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు,ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలను దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ.. మహువా మొయిత్రాతోపాటు ఆమెపై ఫిర్యాదులు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే, న్యావాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ నిషికాంత్ దుబే, న్యాయవాది దెహద్రాయ్‌ను కమిటీ విచారించింది.నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది. ఈ క్రమంలోనే ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే.పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు పోలీసు అధికారులతో ఉన్న పరిచయాలతో మహువా తనపై అక్రమంగా నిఘా ఉంచారని డిసెంబర్‌లో దెహద్రాయ్ సీబీఐకి లేఖ రాశారు. తన ఫోన్ నెంబర్‌తో, తాను ఎక్కడున్నాననే విషయాన్ని ట్రాక్ చేసే అవకాశం ఉందని ఆ లేఖలో ఆరోపించారు.

# 184 మంది మయన్మార్ సైనికులను వెనక్కి పంపిన భారత్



**న్యూఢిల్లీ, జనవరి 23:** అంతర్యుద్ధం కారణంగా అట్టుడుకుతున్న మయన్మార్ నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మిజోరంలోకి ప్రవేశించిన 184 మంది సైనికులను భారత్ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని అస్సోం రైఫిల్స్ వెల్లడించింది. గత వారం అరాకన్ ఆర్మీ సాయుధులు మయన్మార్ సైనిక క్యాంప్‌పై దాడి చేశారు. దీంతో మొత్తం 276 మంది అక్కడి సైనికులు భారత్‌లో చొరబడ్డారు. ఇందుకోసం వారు భారత్- మయన్మార్-బంగ్లాదేశ్ కూడలిలోని బందూక్‌బంగా గ్రామాన్ని వాడుకున్నారు. ఇది దక్షిణ మిజోరంలో ఉంది. వీరి వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి. వీరు నేరుగా పర్వాలోని అస్సోం క్యాంప్‌లో లొంగిపోయారు. నాటి నుంచి అస్సోం రైఫిల్స్ వారి బాగోగులు చూసుకుంటోంది. వీరిని శనివారం ఆయిజోల్‌కు తరలించారు. అక్కడి లెంగ్‌పుయ్ ఎయిర్ పోర్టు నుంచి మయన్మార్‌కు పంపించారు. ఈ గ్రూపులో కర్నల్, 36 మంది ఆఫీసర్లు, 240 మంది జవాన్లు ఉన్నారు. 2021 నుంచి మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ప్రజా ప్రభుత్వాన్ని సైన్యం కూలదోయడంతో అంతర్యుద్ధానికి బీజం పడింది. 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్' భారీ ఎత్తున సైన్యంపై దాడులు మొదలుపెట్టింది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం, టాంగ్ జాతీయ విమోచన సైన్యం, అరాకన్ ఆర్మీ భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధతిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది. ఇవి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకొని సమాంతరప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నాయి. వీరి దాడులు తట్టుకోలేక వందల మంది సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు.

# జయలలిత నగలను తమిళనాడుకు అప్పగించండి

## కేసు ఖర్చుల కింద రూ.5 కోట్లు చెల్లించాలి

## తమిళనాడు ప్రభుత్వానికి కర్ణాటక కోర్టు ఆదేశం

**బెంగళూరు, జనవరి 23:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి ధరించిన విలువైన ఆభరణాలను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించాలని బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ బంగారం వజ్రాభరణాలను భద్రపరచాలా వద్దా అన్న విషయమై తమిళనాడుప్రభుత్వం సత్వరనిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఈ ఆభరణాలను కూడా ఒక కీలక ఆధారంగా కోర్టు విశ్వసించి వాటిని డిపాజిట్‌చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు కర్ణాటకలో ఈ కేసు విచారణ జరిగింది. దీనితో ఇందుకు సంబంధించిన మొత్త సాక్ష్యం, విలువైన ఆభరణాలు అన్నింటినీ కర్ణాటక ట్రెజరీలోభద్రపరిచారు. ట్రెజరీలో ఉన్నా కోర్టు కస్టడీలో ఉన్నట్లు పరిగణించింది. సిటీ సివిల్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి హెచ్‌ఎ మోహన్ కేసు పూర్వాపరాలను విచారించి ఈ ఆభరణాల న్నింటినీ తమిళనాడుప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. అంతకుముందు జయలలిత సంతానం అని చెప్పుకుంటున్నవారికి ఈ ఆభరణాలు పొందే హక్కులు లేవని, వీటిని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జప్తుచేసిందని అందువల్ల వారికి హక్కులులేవన్నారు. ఆనాడు తామే జయలలితకు నిజమైన వారసులమని జెదీప, జెదీపక్‌లు దాఖలుచేసిన పిటిషన్లను సిబిఐ కోర్టు తిరస్కరించింది. ఈ ఆభరణాలను వేలంవేయడం కంటే వాటిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించడమే మేలని భావించి న్యాయమూర్తి తన ఆదేశాల్లో హోంశాఖ ఇందుకు అధీకృత ప్రతినిధి అని తేల్చి చెప్పారు. హోంశాఖ సెక్రటరీ పోలీస్ బృందంతో కలిసి వచ్చి ఈ ఆభరణాలను తీసుకోవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. అదేసమయంలో కేసును కర్ణాటకలో విచారణ చేసినందుకుగాను తగిన ఖర్చులకింద రూ.5 కోట్లు చెల్లించాలని కూడా తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మొత్తం ఒక ఫిక్సెడ్ డిపాజిట్‌లో భారతీయ స్టేట్‌బ్యాంకు చెన్నై శాఖలో ఉంచాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత, ఆమె నెచ్చెలి వి శశికళ, విఎన్‌సుధాకరన్, శశికళ మరదలు ఇలవరసిలపై స్పెషల్‌కోర్టు విచారణచేసిన సంగతి తెలిసిందే.

# అయోధ్యలో దొంగలు! భక్తుల నగదు, నగలు మాయం!

**అయోధ్య, జనవరి 23:** అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడు కొలువుదీరిన నేపథ్యంలో దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. సెక్యూరిటీ గేట్లను దాటుకుని భక్తులు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. ఇక దొంగలు కూడా ఇదే అదనుగా భావించి, భక్తుల బ్యాగులను కొట్టేశారు. నగదు, నగలు, ఫోన్లు, ఇతర విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. పూర్ణిమ అనే భక్తురాలు అయోధ్య రాముడిని దర్శించుకునేందుకు అయోధ్య చేరుకున్నారు. ఇక బాలరాముడి దర్శనం కోసం ఆలయంలోకి ప్రవేశించింది. రాముడి దర్శనం చేసుకున్న ఆక్షణాలను అనుభూతి పొందకముందే ఆమె బ్యాగులోని డబ్బు మాయమైనట్లు గ్రహించింది. ఆమె బ్యాగును దొంగలు బ్లేడ్‌తో కోసి, దాంట్లో డబ్బును దొంగిలించారు. ఇతర విలువైన వస్తువులను కూడా అపహరించినట్లు పూర్ణిమ తెలిపారు. వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో నియంత్రించడం ఆలయ సిబ్బందికి కష్టంగా మారి ఉండొచ్చని పేర్కొన్నారు. అయితే జేబు దొంగలు భక్తులను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదన్నారు. పూర్ణిమ స్నేహితురాలు ప్రాప్తి కూడా అయోధ్యకు వచ్చారు. ఆమె బ్యాగ్ జిప్‌ను తీసి, ఆధార్ కార్డు, ఎటిఎం కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్‌తోపాటు ఇతర డాక్యుమెంట్లను దొంగిలించినట్లు ప్రాప్తి పేర్కొన్నారు. ఆ డాక్యుమెంట్లను మిస్‌యూజ్ చేస్తారేమోననే భయం ఉందని చెప్పారు. తాను తన బ్యాగ్‌ను చాలా జాగ్రత్తగా పట్టుకున్నాను. కానీ ఎలా జిప్ తీసి వాటిని అపహరించారో తెలియడంలేదన్నారు ప్రాప్తి. జనవరి 16 నుంచి తాము అయోధ్యలో పర్యటిస్తున్నామని ప్రాప్తి తెలిపారు. ఈ దొంగతనాలకు పాల్పడేది అయోధ్య వాసులు మాత్రం కాదు. ఇక్కడున్న ఆటో, బస్సు, క్యాబ్ డ్రైవర్లు చాలా మంది వారు. హానెస్ట్ పర్సన్స్. తాము తమ లగేజీని వారి వద్దఉంచి వెళ్లినప్పటికీ ఎలాంటి వస్తువులు మాయం కాలేదని స్పష్టం చేశారు. పిక్ పాకెటర్స్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారే అని పేర్కొన్నారు. చాలా మంది భక్తులకు సంబంధించిన డబ్బు, ఇతర వస్తువులను పిక్ పాకెటర్స్ దొంగిలించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేరగాళ్లే దొంగతనాలకు పాల్పడి ఉంటారని అయోధ్యవాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# చైనా జింజియాంగ్‌ప్రాంతంలో భూకంపం: ఆరుగురికి తీవ్ర గాయాలు,120 ఇళ్లు ధ్వంసం

**బీజింగ్, జనవరి 23:** చైనా పశ్చిమప్రాంతంలోని జింజియాంగ్‌ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున సంభవించిన భూకంపంలో ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. సుమారుగా 120 ఇళ్లు ధ్వంసం అయ్యాయని. ఎముకలు కొరికే చలి వాతావరణంలో ఈభూకంపం సంభవించి మరింత నష్టం కలుగచేసిందని అధికారులు చెపుతున్నారు. రిక్టర్‌స్కేలుపై ఈ భూకంప ప్రభావం 7.1గా నమోదయింది. దేశంలోని పశ్చిమప్రాంతాల్లోనే ఇటీవలి కాలంలో తరచూ భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. తాజాగా వచ్చిన భూప్రకంపనలు కూడా ఈ కోవకు చెందినవే. రాత్రి రెండు గంటలప్రాంతంలో అక్సు ప్రాంతంలోని ఉచ్చుర్‌పన్ కౌంటీలో ఈ భూకంపం సంభవించినట్లు చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. సుమారు 200 మంది సహాయక సిబ్బందిని ఈప్రాంతానికి పంపించినట్లు అధికారులు తెలిపారు. చైనా మాండలికంలో ఈ ప్రాంతాన్ని వుషి అని పిలుస్తుంటారు. మొత్తం 47 ఇళ్లు ధ్వంసం కాగా 78 ఇళ్లు పాక్షికంగాను, కొన్ని వ్యవసా యక్షేత్రాలకు కూడా నష్టం వాటిల్లినట్లు తేలింది. ఈ భూకంపం వల్ల విద్యుత్ తీగలు తెగిపో యాయి. ఉచ్చుర్‌పన్‌కౌంటీప్రాంతంలో సుమారు 2.33 లక్షలమంది జీవిస్తున్నారని జింజియాంగ్ అధికారులు తెలిపారు.రైలు రోడ్డు రాకపోకలు ఉదయం ఏడు గంటలనుంచే పునరుద్ధరించారు. రైలు మార్గంలో ఎలాంటి నష్టం లేదని ధృవీకరణ కావడంతో వాటిని పునరుద్ధరించారు. అయితే భూకంపం వచ్చినవెంటనే 23 రైళ్లు రద్దుచేసారు.



ఈప్రాంతంలో ఎక్కువగా ఉయ్‌ఘర్ ముస్లింలు ఉంటారు. టర్కీ తెగకు చెందిన ముస్లింలు ఇక్కడ ఎకునకవ జీవిస్తున్నారు. వీరందరిని కూడా చైనా ప్రభుత్వం సామూహిక నిర్బంధంలో ఉంచింది. ఈ ప్రాంతం మొత్తం భారీ ఎత్తున మిలిటరీ స్థావరాలతో ఉంటుంది. పారామిలిటరీ దళాలు ఈ భూకంపన శకలాలను తొలగించేందుకు రంగంలోకి వచ్చారు. గన్సున, క్వింగాయ్, సిచువాన్, యున్నన్‌ప్రాదేశిక ప్రాంతాల్లో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తున్నాయి. టిబెట్ సరిహద్దుల్లోను, జింజియాంగ్ ప్రాంతంలోనే ఈ భూకంపాలు ఎక్కువ సంభవిస్తుంటాయి. గత ఏడాది డిసెంబరులో గన్సులో సంభవించిన భూకంపంలో 51 మంది చనిపోయారు. 2008లో సిచువాన్‌ప్రాంతంలో వచ్చిన భూకంపంలో 90వేలమందికిపైగా చనిపోయారు. స్కూళ్లు, ఇతర భవనాలు కూడా మొత్తం ధ్వంసం కావడంతో పునరుద్ధరణకు చాలా కాలం పట్టింది. అప్పటినుంచి కూడా చైనా పాలకులు భూకంపాలను సైతం తట్టుకునే విధంగా నిర్మాణాలు చేస్తున్నారు.

# మాల్దీవుల దిశగా చైనా పరిశోధక నౌక!

**న్యూఢిల్లీ, జనవరి23:** భారత్, మాల్దీవుల మధ్య వివాదం రాజుకొన్న వేళ హిందూ మహాసముద్రంలో చైనా పరిశోధక నౌక కదలికలు చర్చనీయాంశంగా మారాయి. మాలె దిశగా ప్రయాణిస్తున్న షియాంగ్ యాంగ్ హాంగ్ 03 నౌకపై మన నేవీ దృష్టి సారించింది. అది అక్కడున్న విషయం తమకు తెలుసని అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని కదలికల్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ఇండియన్ ఈఈజెడ్‌లో దాని కార్యకలాపాలు మొదలైనట్లు ఇంకా తమ దృష్టికి రాలేదని వెల్లడించారు. కొన్ని వారాల్లో ఇది మాల్దీవుల తీరానికి చేరుతుందని సమాచారం. గతంలో ఇదే తరహా నౌక శ్రీలంక తీరంలో నిఘా కార్యకలాపాలు నిర్వహించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 2019లో భారత ఈఈజెడ్‌లోకి అనుమతి లేకుండా చైనా నౌక పౌర ప్రయోజనాలకు సంబంధించినవని భారత అధికారులు ఆరోపిస్తున్నారు. వాటిలోని సాధనాలు నిఘా సమాచారాన్ని సేకరిస్తాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇవి భారత్‌లో కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు, గగనతలంపై నిఘా ఉంచగలవు. మన పోర్టులు, అణుకేంద్రాలపై కూడా ఓ కన్నేయగలవని తెలుస్తోంది. అయితే తమ పరిశోధక నౌకను సాధారణ దృష్టితో చూడాలని గతంలో భారత్‌ను ఉద్దేశించి చైనా వ్యాఖ్యానించింది.

మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జుకు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ చైనా అనుకూల పార్టీగా పేరుగాంచింది. దానికి తగ్గట్లే ఆయన భారత్‌తో వివాదం వేళ బీజింగ్‌లో పర్యటించారు. తమ దేశంలోని సైన్యాన్ని వాపస్ తీసుకోవాలని భారత్‌ను కోరారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, అధికారులతో నగర అభివృద్ధిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్‌గా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి తాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల కింద రూ.113 కోట్ల 23 లక్షలతో 574 పనులు చేపటినట్లు, ఇందులో 488 పనులు పూర్తికాగా 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించ లేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ.24కోట్ల72లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు రూ.1751 లోలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి, నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత ఉందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్‌రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్‌లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సమీక్షలో ఖమ్మం ఆర్డిఓ జి.గణేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం పెంచిన ధరణి కమిటీ.. ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం

## మంత్రి పొంగులేటితో భేటీ, మధ్యంతర నివేదికపై చర్చ

## నేడు 4 జిల్లాల్లో పర్యటన, కలెక్టర్లతో నేరుగా తొలి విడత సమావేశం

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** ధరణి కమిటీ వేగం పెంచింది. ప్రత్యక్ష కార్యాచరణకు దిగింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ధరణి కమిటీ సమావేశమైంది. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, రేమండ్ పీటర్, సునీల్ సమావేశమై ధరణి పోర్టల్ లోపాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ఇప్పటి వరకు నిర్వహించిన సమావేశాల్లో తమ దృష్టికి వచ్చిన అంశాలపై చర్చించారు. ధరణి పోర్టల్ పూర్తి లోప భూయిష్టంగా ఉందనీ, అందుకే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కమిటీ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రైతుల భూముల నమోదు ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో జరుగలేదనీ, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో మధ్యంతర నివేదికపై కమిటీ సభ్యులు కీలక చర్చ నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా బుధవారం సిద్దిపేట, మెదక్ జిల్లాలలతో పాటు మరో రెండు జిల్లాలు కలిపి మొత్తం నాలుగు జిల్లాల కలెక్టర్లతో ధరణి కమిటి సమావేశం కానుంది. క్షేత్రస్థాయిలో భూ సమస్యలపై కమిటీ ఆరా తీయనుంది.

భేటీ అనంతరం రెవెన్యూ శాఖ మంత్రికి ధరణి కమిటీ సభ్యులు పూర్తి స్థాయి మధ్యంతర నివేదికను అందజేయనున్నారు. అంతకు ముందు మధ్యంతర నివేదికపై సీఎం రేవంత్ రెడ్డితోనూ ధరణి కమిటి సభ్యులు సమావేశమై చర్చించనున్నారు.

రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లకు సమాచారం ఎక్కువగా సమస్యలు, ఫిర్యాదులు ఉన్న జిల్లాలపై దృష్టిసారించింది. ధరణి మార్పులు, సమస్యల పరిష్కారం, భూమాతగా మార్పు వంటి అంశాలతోపాటు పలు విషయాలను చర్చించనున్నారు. మూడు దశలుగా భేటీలు నిర్వహించిన ఈ కమిటీ రెండు రకాల నివేదికలను రూపొందించాలని భావిస్తోంది. తాత్కాలిక పరిష్కారాలు శాశ్వత పరిష్కారాల దిశగా సమావేశాలను నిర్వహిస్తోంది. ధరణి సమస్యలపై చర్చిందేందుకు రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో ధరణి కమిటీ సమావేశం కావాలని నిర్ణయించింది. ఈ నెల 24న ఉదయం 10.30 గంటలకు తొలి అడుగు వేయాలని నిర్ణయించి ఆయా జిల్లాల కలెక్టర్లకు సమాచారం అందజేసింది. ఈ సమావేశంలో ధరణి సమస్యలు, చెక్‌లిస్టులలో నెలకొన్న సమస్యలు, వాటి తీరుతెన్నులు, తహాశీల్దార్లు, ఆర్డీవోల విచారణా నివేదికలు, ఆర్డీవోలు, తహాశీల్దార్లు వెల్లడించిన అంశాలు, న్యాయపరమైన చిక్కులు, నిజామాబాద్‌లో భూభారతి ప్రాజెక్టఉ స్టేటస్, ధరణి సమస్యల నివారణకు తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. సచివాలయంలో ఈ సమావేశం కొనసాగనుంది.

# నేతాజీ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** నేతాజి సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అర్‌అండ్‌బి సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాకులు నేతాజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి కోమటిరెడ్డి నివాళులు అర్పించారు. భారతజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ నేతాజీ అని కొనియాడారు.

# నేటి నుంచి విధుల్లోకి టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** టెక్స్‌టైల్ పార్క్‌లో పని చేస్తున్న కార్మికులు బుదవారం నుంచి విధుల్లోకి వెళ్లనున్నారు. మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, పేరుకు పోయిన ఉత్పత్తులతో పరిశ్రమను నడిపించే పరిస్థితి లేదని టెక్స్‌టైల్ పార్క్‌లో యజమానులు నిర్ణయించి మూసివేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ప్రభుత్వం స్పందించి టెక్స్‌టైల్ పార్క్ పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్ ఆర్‌విఎం ఆర్డర్ ఇస్తామని ప్రకటించడంతో తిరిగి పార్క్‌లో పరి శ్రమలు నడిపించాలని యజమానులు ప్రయత్నించారు. కానీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కలిసి ఇకపై పరిశ్రమ బంద్ చేయమని స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు వస్తామని తెలుపడంతో ఇప్పటి వరకు పరిశ్రమలోని మగ్గాలు బంద్ అయ్యాయి. మంగళవారం కార్మిక సంఘాల నాయకులు, యజమానులకు జరిగిన చర్చలు సఫలం కావడంతో విదుల్లోకి చేరుతామని నాయకులు ప్రకటించారు. బుదవారం నుంచి కార్మికులు విధుల్లో చేరుతున్నారని కార్మిక సంఘం నాయకుడు మూషం రమేష్ తెలిపారు.

# 17 మంది ఎంపిలను గెలిపించే బాధ్యత మహిళా కాంగ్రెస్‌దే

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 ఎంపిలను గెలిపించేందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రతి ఓటరును కలిసి దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించి వారి మనసులను గెలుచుకోవాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. మంగళవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన స్టేట్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే సంక్షేమపథకాలు ఇంత గొప్పగా అమలవుతున్నాయని ఇక కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావాలంటే 17లోక్‌సభస్థానాల్లో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించాలని ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. మహిళలకు నామినేటెడ్ పోస్టులు అత్యధిక వాటా ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించామని ఆమెతెలిపారు. జిల్లా అధ్యక్షులు ,స్టేట్ ఆఫీస్‌బేరర్‌లు అందరి బయోడేటాను కూడా వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇచ్చామని ఆమె తెలిపారు. జిల్లా, బ్లాక్‌కమిటి, డివిజన్ మండల్, పట్టణ, వార్డు కమిటిలు మొత్తం మంది ఈ రోజు హాజరైనవారు రేపటి నుంచి బూత్ లెవల్‌లో ఇంటింటికి వెళ్ళాలని ఎవరైనా ఓటు హక్కులేకపోతే వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యత కూడా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో నీలం పద్మ, సుజాత సదాలక్ష్మీ, దుర్గారాణి, మంజులపద్మ, సౌజన్యదేవి, ప్రసన్న ఉషశ్రీ, కవిత, జయమ్మ, ఆర్‌లక్ష్మీ, మాధవి, వసంత, సత్యప్రసన్న, ఎం లక్ష్మి జ్ఞానేశ్వరీ, విజయలక్ష్మీ, అనురాధ, పార్వతమ్మ, సరళ, రాజేశ్వరీ రాదా నగశిమణి, శ్రీదేవి, దుర్గా వసంతశోభ, శైలజ ఆదిత్య పావని, జరీన్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

# పౌర సరఫరాల కార్పొరేషన్ ఉద్యోగుల మెడికల్‌క్లెయిం రూ.5 లక్షలకు పెంపు

## న్యూఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం : కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పౌరసరఫరాల సంస్థ శాశ్వత ప్రాతిపదికలో పని చేసే ఉద్యోగుల గ్రూప్ మెడికల్ క్లైం రూ.ఐదు లక్షలకు పెంచడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ వెల్లడించారు. మెడికల్ క్లైం చెల్లింపు కోసం బీమా కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి టెండర్లు గతంలో పిలువగా న్యూ ఇండియా కంపెనీ తక్కువ ప్రీమియం కోట్ చేసింది. మెడికల్ క్లైం ధరలను నిర్ణయించడానికి జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్ మెంట్), జనరల్ మేనేజ్‌మెంట్ (మార్కెటింగ్) జనరల్ మేనేజ్‌మెంట్ (ఫైనాన్స్) డిప్యూటీ జనరల్ మేనేజ్‌మెంట్ (అడ్మిన్)తో ఒక కమిటి వేయడం జరిగిందని చౌహాన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీల్డ్ కొటేషన్ ఆహ్వా నించారు. మంగళవారం పౌరసరఫరాల భవన్‌లో కమీషనర్ డిఎస్ చౌహాన్ సమక్షంలో కమిటి సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో సీల్డ్ కొటేషన్‌లు తెరిచారు. న్యూఇండియా కంపెనీ అందరికంటే తక్కువ కొటేషన్ వేసింది. గతంలో మెడికల్ క్లైర్ రూ.3లక్షలు మాత్రమే ఉండేంది.

# మోడీ రాముడు.. రాహుల్ రావణుడా! ఇదేమి న్యాయం?

## హిందూ ఓట్ల మీదనే బిజెపికి ప్రేమ

## మాజీ ఎంపి వి.హనుమంతరావు



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** మోడీ రాముడు రాహుల్ రావణుడా ఇదేం న్యాయం అసోం ముఖ్యమంత్రి హేమంత్‌బిశ్వ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా సభ్యసమాజం ఖండించాలని మాజీ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో హనుమంత రావు మాట్లాడుతూ రాముడిని ఆయుధంగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలువాలని బిజెపి ఎత్తువేస్తున్నదని ఆరోపించారు. రాహుల్‌గాంధీకి దేశవ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి అడ్డుపడుతోందని ఆరోపించారు. అభివృద్ధి లేదు కానీ నరేంద్రమోడీకి హిందు ఓట్లమీద ప్రేమ ఉందని ఆరోపించారు. రాముడు ఒక్కడే మీ దేవుడా ? మోడీ అన్ని దేవాలయాలకు తిరగవచ్చు కానీ రాహుల్ గాంధీ వెళ్ళాడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. నీవు పిలిచినప్పుడే దేవాలయంలోకి పోవాలా అయోధ్యలోనే రాముడు వున్నాడా భద్రాచలంలో రాముడు లేడా? ఎందుకు భద్రాచలం రాముడికి ఆహ్వానం ఇవ్వలేదు అని ఆయన ప్రశ్నించారు. నాకంటే ఎక్కువ రామభక్తులు ఉన్నాడా అసోం సిఎం దిగజారి మాట్లాడుతున్నారని హేమంత్ బిశ్వ రాహుల్ అకారణంగా నిందించాడని ఆయన అసోంలో తూడ్చుపెట్టుకుపోతారు అని ఆగ్రహంతో అన్నారు. రాముడు అందరివాడు మణిపూర్‌లో వందల మంది మహిళలు చనిపోతే మోడీ వెళ్ళడంలేదు కానీ పార్లమెంట్ ఎన్నికల కోసం రాముడిని ఆయుధంగా వాడుకుంటున్నారు.

# ఎసిబి వలలో నర్కుడ పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్

## రూ. 45వేలు స్వాధీనం చేస్తున్న అధికారులు

**శంషాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామపంచాయతీ కార్యాలయంపై మంగళవారం ఎసీబి అధికారులు దాడి నిర్వహించారు. ఓ ఇంటి నిర్మాణానికి సంబంధించి నెంబర్ కేటాయించడానికి పెద్దఎత్తున డబ్బుల డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీనితో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించి అవినీతి జలగలను పట్టించినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహయాదవ్, నర్కుడతోపాటు పెద్దతుప్రా గ్రామపంచాయతీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి నూతన గృహ నిర్మాణాన్ని చేపట్టాడు. దీనితో పంచాయతీ అధికారులు అతని డబ్బుల కోసం వేధించసాగరు. గతంలో అతని బంధువు నిర్మించిన గృహానికి ఇంటి నెంబర్ కేటాయించే విషయంలో కూడా పెద్దఎత్తున డబ్బులు డిమాండ్ చేశారు. దీనితో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించాడు. మంగళవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయంపై దాడిచేసి పంచాయతీ కార్యదర్శి గుర్క లక్ష్మీనరసింహ యాదవ్, బిల్ కలెక్టర్ అవుసుల నాగరాజ్‌ను రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. కార్యా లయంలోని బీరువాలో లభించిన 45వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న ఏసిబి అధికారులు వారి నివాస గృహాల్లో కూడా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# గచ్చిబౌలి పిఎస్‌లో నమోదైన కేసు టేకోవర్

## గొర్రెల పంపిణీ అక్రమాలపై ఎసిబి దృష్టి.. రూ.2.20 కోట్లు స్వాహా

## ఎఫ్ఐఆర్‌లో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ల పేరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ వ్యవహారంలో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఈ పథకంలో అక్రమాలు జరిగాయని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును టేకోవర్ చేసింది. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డిజి సీవీ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. కేసు దర్యాప్తును మొదలు పెట్టామని, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను విచారిస్తామని వివరించారు. గొర్రెల పంపిణీలో అక్రమాలకు పాల్పడినట్లు ఎదుర్కొంటున్న అధికారులలో ముందుగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వారిని విచారిస్తామని అధికార వర్గాల సమాచారం. ఎఫ్ఐఆర్‌లో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్,. కేశవ సాయిల పేర్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

వీరిద్దరితో పాటు కొండాపూర్‌కు చెందిన లోలోనాది లైవ్ కంపెనీ కాంట్రాక్టర్ సయ్యద్ మొయిద్‌కు ఈ స్కాంలో పాత్ర ఉందని తెలుస్తోంది. ఇటీవలే ఈ కేసును రాష్ట్ర సర్కార్ ఏసీబీకి బదిలీ చేసింది. అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు కేసు విచారణను సిఐయుకు అప్పగించారు. రంగంలోకి దిగిన విచారణ బృందం అన్ని అంశాలను కూలకుషంగా పరిశీలించి విచారణ వేగవంతం చేసింది.

మొత్తం 133 గొర్రెల యూనిట్లకు చెల్లించాల్సిన రూ.2.20 కోట్లు పక్కదారి మళ్లినట్లు గుర్తించింది. ఇందుకు సంబంధించి మాసబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైళ్లు, హార్డ్ డిస్క్‌లు మాయమైనట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు.

ఈ మొత్తం వ్యవహారంలో 133 గొర్రెల యూనిట్లకు సంబంధించిన నిధులు మాత్రమే గోల్‌మాల్ అయ్యాయా? గతంలో కూడా ఏమైనా నిధులు స్వాహా చేశారా? పశుసంవర్ధక శాఖకు చెందిన ఎంత మంది అధికారులు, సిబ్బంది ఈ వ్యవహారం నడిపించారు. ఇందులో ఇంకా ఉన్నతాధికారుల ప్రమేయం ఉందా? అనే అంశాలపై విచారణ వేగవంతం చేశారు. ఒకటి రెండు రోజుల్లో గొర్రెల పంపిణీ కేసులో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టే అవకాశం ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందిని ప్రశ్నించనున్నారు. అయితే ఈ వ్యవహారంలో మరిన్ని నిధులు గోల్‌మాల్ జరిగినట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ పథకంలో భాగంగా ఒకే యూనిట్‌ను వంద యూనిట్లుగా చూపడం, రీ-సైక్లింగ్‌పై ఫిర్యాదులు ఉన్నట్లు తెలుస్తోంది.

అలాగే ఫైళ్ల మాయం, అందులోనూ మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్‌పై కేసు, ఇలాంటి పరిణామాలను గమనించిన పోలీసు ఉన్నతాధికారులు దీనిని కుంభకోణంగా గుర్తించి సర్కార్ దృష్టిక తీసుకెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిరోధక శాఖను రంగంలోకి దింపింది. ఈ కేసు విచారణలో ఏసీబీ కొంతమందిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కొంతమంది రాజకీయ నేతలు కూడా గొర్రెల పంపిణీ నిధులు స్వాహా కేసులో అధికారులతో కుమ్మక్కయ్యారా అనే కోణంలోనూ ఏసీబీ ఆరా తీస్తోంది.

# 29 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రం నుంచి అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రం నుంచి ఆయోధ్యకు బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. అయోధ్య రామ్‌లల్లా దర్శనార్థం రాష్ట్ర భక్తులకు బీజేపీ ఈ సౌకర్యం కల్పిస్తోంది. ఈ నెల 29నుంచి ప్రత్యేక రైళ్లను నడపను న్నారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గం నుంచి 200మంది చొప్పున అయోధ్య యాత్ర చేసి బాలరాముడిని దర్శనం చేసుకునేలా బీజేపీ ప్రణాళిక రూపొందించి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

ఈ ప్రత్యేక రైళ్లలో 20 బోగీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో రైతు లో 1400 మంది ప్రయాణీకులు ఒకేసారి ప్రయాణించేలా చర్యలు తీసుకుం టున్నారు. కాగా, అయోధ్యకు వెళ్లఇ తిరిగి వచ్చేందుకు 4 రోజుల సమయం పట్టనుంది. సికింద్రాబాద్, ఖాజీపేటలనుంచి ఈ ప్రత్యేక రైళ్లు బయల్దేరి వెళ్లనున్నాయి. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా తేదీలను, ఎక్కాల్సిన స్టేషన్ల వివరాలను బీజేపీ ప్రకటించింది.

# అనుమతి లేకుండా నిల్వచేసిన మందులు సీజ్

## రెండు ప్రాంతాల్లో దాడులు చేసిన డ్రగ్స్ కంట్రోల్ అధికారులు

## డిసిఎ డిజి కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేకుండా నిల్వ చేసిన మందులను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లాతోపాటు, వరంగల్ జిల్లాలోనూ మందులను సీజ్ చేసినట్టు డీసీఏ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు ప్రాంతాల్లో కలిపి రూ. 5.80 లక్షల విలువ చేసే మందులను సీజ్ చేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా నర్సింగిలో ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్(పీఎంపీ)గా కొనసాగుతున్న రాహుల్ కుమార్ శర్మ అనే వ్యక్తి అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 27 రకాల మందులను రూ. 5 లక్షల విలువ చేసే మందులను సీజ్ చేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లా cలా వరంగల్‌లో ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ నిర్వహిస్తున్న టి రాజేందర్ అనే వ్యక్తి అనుమతి లేకుండా నిల్వ చేసిన 40 రకాల మందులను సుమారు రూ. 80వేల విలువ చేసే మందులను సీజ్ చేసినట్టు తెలిపారు. అధికారుల దాడుల్లో పలురకాల యాంటీబయాటెక్ మందులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. అనుమతి లేకుండా అమ్ముతున్న యాంటీబయాటిక్ మందుల శాంపిల్స్‌ను సేకరించామని.. వాటిని పరీక్షలు నిర్వహించిన తరువాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటామనేది స్పష్టం చేయనున్నట్టు తెలిపారు.

# వ్యక్తులు అనుకుంటే పార్టీలు ఖతం కావు

## కెటిఆర్, హరీశ్‌రావు అమరవీరులకు క్షమాపణలు చెప్పాలి

## బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ధ్వజం



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా బీఆర్ఎస్ నేతల మాటలు ఉన్నాయని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునపందన్‌రావు మండిపడ్డారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులపై మంగళవారం ఆయన ఫైర్ అయ్యారు. వ్యక్తులు అనుకుంటే పార్టీలు ఖతం కావని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సున్నాగా మిగిలిపోతుందన్నారు. బీజేపీపై అవాకులు, చెవాకులు మాట్లాడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ అమరులకు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కష్టపడేవారికి బీఆర్ఎస్‌లో ఏనాడూ గుర్తింపు దక్కలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు టిక్కెట్లు ఇస్తామని కేటీఆర్, హరీష్‌రావులు అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ పేరును ఉపయోగించుకొని ఉద్యమకారులకు అన్యాయం చేశారని ఆరోపించారు.

# కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం

**కొత్తగూడెం, జనవరి 23, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి తెర లేపారు. అవిశ్వాస తీర్మానం చేసిన వారిలో కౌన్సిలర్లు బీమా శ్రీవల్లి, రావి మమత, మాదా సత్యవతి, తొంగరు రాజనళిని జయంతి, మోరె రూప, వనచర్ల విమల, కే.సుజాత, పల్లపు లక్ష్మణ్, బోయిన విజయకుమార్, పోలోజు సత్యనారాయణ చారీ, వై.శ్రీనివాస్‌రెడ్డి, నేరెళ్ల సమైక్య, అఫ్జల్ ఉన్నీసా బేగం, కాసుల ఉమారాణి, తంగెళ్ల లక్ష్మణ్, వేల్పుల దామోదర్, కంభంపాటి లీలారాణి, అంబుల వేణు గోపాల్, పులి గీత, ఎం.ఆమని తదితరులు ఈ మేరకు కలెక్టర్‌ను కలిశారు. గతంలో కూడా చైర్‌పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కౌన్సిలర్లు సిద్ధం అవగా మాజీ ఎమ్మెల్యే వనమా ఆదేశాలతో వారు అవిశ్వాస తీర్మానం పెట్టలేకపోయారు. కానీ ఇప్పుడు కూడా అలానే జరుగుతుండటంతో ఆమె చైర్మన్‌గా కొనసా గడం ఇష్టలేక 22 మంది కౌన్సిలర్లు వ్యతిరేకతకు తెరలేపారు. వార్డుల్లో జరుగుతున్న అవకతవలు, అభివృద్ధి పనుల గురించి చెప్పడం లేదు. ఎజెండాపై తీర్మానించడం లేదు. ఆమె ఇష్టాను సారంగా చేస్తున్నారు. తాము నామమాత్రంగానే ఉంటున్నాం. అవి నీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. పార్టీ అధిష్ఠానం ఏమీ లేదు. బీఆర్ఎస్ పార్టీ తరపుననే అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. చైర్‌పర్సన్ ఆగడాలు తట్టుకోలేక పోతున్నాం. మా వార్డుల్లో పనులు జరిగినా మాకు తెలియకుండానే అమలు చేస్తున్నారు. గతంలో అనేక పనుల విషయాల్లో కమీషన్లు, అవకతవకలు జరిగాయి. రూల్స్, రెగ్యులేషన్ ప్రకారం మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఈ విషయంపై కలెక్టర్‌ను కలిసి విన్నవించాం. మా వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదు. మాకు చైర్‌పర్సన్ సహకరించం లేదు. ఇదేదో వ్యతిరేకం కాదు, రాజకీయం కూడా కాదు. మేమంతా ఏకాభిప్రాంతంతోనే నిర్ణయం తీసుకున్నాం. కలెక్టర్ స్పందించి వెంటనే నోటీసు ఇస్తామని చెప్పి హామీ ఇవ్వడం చాలా బాగుంది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఆవిశ్వాస తీర్మానం కాపీని ఇవ్వడానికి వచ్చిన కౌన్సిలర్లు

# కొత్త బడ్జెట్‌లో ఎన్‌పిఎస్‌కు మెరుగులు!

**కీలక సంస్కరణలతో పలు రాయితీలు**

**ఆకర్షణీయంగా జాతీయ పింఛన్ పథకం**

**12 శాతానికి పన్ను మినహాయింపు యోచన**

**బడ్జెట్‌లో అనేక రాయితీలకు ఆస్కారం**

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** వృద్ధాప్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను మరింత ఆకర్షణీయంగా అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులు, పెన్షనర్లకు వరాల దిశగా కార్యాచరణ సాగుతోందని తెలిసింది. జాతీయ పింఛన్ వ్యవస్థలో జమ, నిధుల ఉపసంహరణలపై కేంద్రం కీలక సంస్కరణలు తేనున్నట్లు తెలుస్తోంది. గతంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల్లో భారీ పెరుగుదలను వర్తింపజేసిన కేంద్ర ప్రభుత్వం తాజా ఎన్నికల ఏడాదిలో ఉద్యోగులుతోపాటు ఉద్యోగులు, పింఛనర్లను లక్ష్యంగా చేసుకొని వరాలు ప్రకటించనుందని సమాచారం. ఫిట్‌మెంట్, డీఏలపై అప్‌డేటెడ్‌గా ఉన్న మోడీ ప్రభుత్వం 7వ వేతన సంఘం సిఫార్సులను అమలు చేసింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ పెంపుదలతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు భారీగా పెరిగాయి. 3.68శాతానికి పెరగడంతో కనీస వేతనం రూ. 18వేలనుంచి రూ. 26వేలకు పెరిగింది. ఈపీఎఫ్‌వో తరహాలో జాతీయ పెన్షన్ స్కీమ్‌లోనూ చందాదారులకు పన్ను ప్రయోజనాలు విస్తంపజేసేందుకు కేంద్రం యోచిస్తోంది. ఈ మేరకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ సంస్థ అయిన పీఎఫ్ఆర్డీఏ కేంద్రానికి ప్రతిపాదనలు అందించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో స్పష్టతనివ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉద్యోగుల ఎన్‌పీఎస్‌కు చెల్లించే వాటా మొత్తంలో 10శాతంగా ఉన్న పన్ను మినహాయింపు 12శాతానికి పెంచే అవకాశం ఉంది. పన్ను భారాన్ని కూడా తగ్గించే యోచనలో ఉన్నారని సమాచారం. ఇది బడ్జెట్‌లో రిఫ్లెక్ట్ చేస్తారని ఆర్థిక నిపుణులు వెల్లడి5స్తున్నారు. ఎన్‌పీఎఫ్ ద్వారా వచ్చే రాబడిపై ఆదాయపు పన్ను మినహాయింపు కూడా బడ్జెట్‌లో పొందుపర్చే వీలున్నట్లు నిపుణుల అంచనా. పాత పన్ను విధానంలో 75ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు రూ. 50వేల వరకు పన్ను రాయితీ లభిస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద రూ. 1.5లక్షలకు ఇది అదనం. ఇకపై ఈ మొతనతం రూ. 2లక్షలకు పెరగనుంది.

**ఏం చేయనున్నారు..**

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో ఓటాన్ అకౌంట్ బడ్జెటే అయినప్పటికీ పలు రాయితీలు, పథకాల ప్రకటనకు అవకాశం ఉంది. ఎన్నికల ఏడాది కావడంతో ఉద్యోగులు, పింఛనర్లను లక్ష్యంగా చేసుకొని తాయిలాలకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు. జాతీయ పెన్షన్ స్కీం(ఎన్‌పీఎస్)లో భాగంగా జమ, ఉపసంహరణలపై పన్ను మినహాయింపులు పక్కా అని తెలుస్తోంది. అదేవిధంగా ఇంకా మరికొన్ని ప్రయోజనాలు ప్రకటించనున్నారని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా 75ఏళ్లు పైబడిన ఎన్‌పీఎస్ చందాదారులకు మరిన్ని ప్రయోజనాలకు వీలుగా బడ్జెట్ కసరత్తు చేస్తోందని తెలిసింది. 2004లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకోసం రూపొందించిన ఈ పథకాన్ని 2009లో ఇతర రంగాలకు విస్తరించారు. ఈ పథకంలో స్థిరమైన పెన్షన్‌కు హామీ ఉండదని, కానీ పెట్టుబడిపై వచ్చే లాభాలు పెన్షన్ రూపంలో అందుతాయి. ఉద్యోగులు పనిచేసిన కాలంలో పెన్షన్ అకౌంట్‌కు స్థిరమైన కాంట్రిబ్యూషన్ చేసేలా ఈ పథకం దోహదపడుతోంది.

**ఎన్‌పిఎస్ ఏమిటి..**

నేషనల్ పెన్షన్ పథకం అనేది ప్రభుత్వ ప్రాయోజిత పెన్షన్ పథకం. దీనిని 2004లో పెన్షన్ ఫండ్ అండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఆర్డీఏ) ప్రారంభించింది. ఈ పథకం ప్రధానంగా పదవీ విరమణ అనంతరం వ్యక్తుల ఆర్థిక భవిష్యతు, భద్రత లక్ష్యంగా రూపొందించారు. ఈ పథకంలో చందాదారులు వారి ఉద్యోగ జీవితంలో తమ ఖాతాలో క్రమం తప్పకుండా మదుపు చేసే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ తర్వాత రెగ్యులర్ యాన్యుటీ ప్రయోజనాలను పొందవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే చందాదారులు ఎన్‌పీఎస్ ఖాతానుంచి పాక్షిక ఉపసంహరణలకు వీలు కల్పిస్తారు. ఎన్‌పీఎస్ పథకం ముఖ్య లక్ష్యం ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత వృద్ధాప్యంలో ఆర్థిక స్థిరత్వం, భద్రత కల్పిస్తుంది. ఈ పెన్షన్ స్కీమ్‌లో ఈక్విటీ, డెట్ ఇన్‌స్ట్రుమెంట్లు రెండు రకాలుంటాయి. ఈ పెట్టుబడికి ప్రభుత్వ గ్యారంటీ ఉంటుంది.

**ఇంకా నివేదిక ఇవ్వని కేంద్ర కమిటీ..**

ఈ పథకంలో పలు సంస్కరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలోనే పలు ప్రయత్నాలు చేసింది. ప్రభుత్వ ఉద్యఓగుల ఎన్‌పీఎస్‌లో మార్పులపై కమిటీని ఏర్పాటు చేసింది. ఆర్థిక శాఖ కార్యదర్శి సోమనాథన్ ఆధ్వర్యంలోని కమిటీ కేంద్రానికి ఇంకా నివేదిక అందించలేదు. అయినప్పటికీ ఎన్నఇకల ఏడాది, బడ్జెట్ సమయం కావడంతో కేంద్ర ప్రభుత్వం స్వయంగా సంస్కరణల దిశగా సన్నాహాలు చేస్తోంది.

## రూ. 5 వేల కోట్లతో కాస్మొటిక్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా హైదరాబాద్

**దక్షిణ కొరియా ప్రముఖ సంస్థ డూసన్ ప్రతినిధులతో**

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి భేటీ**



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో కాస్మొటిక్ మ్యానుఫాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత కాస్మొటిక్ తయారీ సంస్థ డూసన్ ముందుకు వచ్చిందని రోడ్లుభవనాలు సినిమాటోగ్రఫి సంస్థ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. దాదాపు ఐదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో దేశంలోనే మొదటి కాస్మొటిక్ మ్యాన్‌ఫాక్చరింగ్ హబ్ హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్నదని మంత్రి వివరించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో రోడ్లుభవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి దక్షిణకొరియా కంపెనీ డూసన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమైనారు. ఆ కంపెనీ ప్రతినిధులు తమ పెట్టుబడులు, డిటెయిల్ ప్రాజెక్టు రిపోర్టును అందించారు. తాము కల్పించే ఉద్యోగాలు పెట్టుబడుల వల్ల స్థానికులకు పరోక్షంగా ప్రత్యక్షంగా కలిగే ప్రయోజనాలు మంత్రికి విజువల్ ప్రజెంటేషన్‌లో వివరించారు. డ్యూసన్ సంస్థ చైనా, వియత్నాం, కంబోడియా, తదితర దేశాలలో నాలుగు వందల అరువై మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టిందని డ్యూసన్ సంస్థకు సంబంధించిన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని ఇపుడు హైదరాబాద్‌లో నెలకొల్పే ఈ కాస్మొటిక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా భారతదేశంలోనే మొదటిదని ప్రతినిధులు మంత్రికి వివరించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడనికి అనుమతులు, భూవసతి, రాయితీల గురించి కంపెనీ ప్రతినిధులు మంత్రితో చర్చలు జరిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో నెంబర్ వన్‌గా ఉందని మంత్రి కొమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి డూసన్ కంపెనీ ప్రతినిధులకు తెలిపారు. సింగిల్ విండో పాలసీతో అన్ని అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. హైదరాబాద్ పారిశ్రామిక వాతావర్ణం, ఇండస్ట్రియల్ పాలసీ ఇతర దేశాలు వ్యాపార సంస్థలకు స్వర్గదామం అని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సమావేశం జరిగాక పరిశ్రమ శాఖ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగిత కల్పన అంశం సంతృప్తికరంగా వుంటే అనుమతులు మంజూరీ చేయడం జరుగుతుందని పరిశ్రమల శాఖ మంత్రితో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కంపెనీ కారణంగా మూడు వేల మందికి ప్రత్యక్షంగా మరో నాలుగు వేలమందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తామని ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు వివరించారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

## టిఎస్‌పిఎస్సీ చైర్మన్, సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తి!

**50 మంది అర్హులుగా ఖరారు చేసిన స్క్రూటినీ కమిటీ**

**సిఎం రేవంత్ ఆమోదం అనంతరం గవర్నర్‌కు ఫైల్**

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్, సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. చైర్మన్, సభ్యుల ఎంపికకు సంబంధించి అర్హులైన వారి పేర్లను స్రూటీని కమిటీ ఫైనల్ చేసినట్టు తెలిసింది. చైర్మన్‌తోపాటు మరో 8 మంది సభ్యుల ఎంపిక కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. 317 వరకు దరఖాస్తులు వచ్చినట్టు సమాచారం. అందులో స్రూటినీ కమిటీ పరిశీలనలో కేవలం చైర్మన్ పోస్టుకే 50 మంది వరకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. మిగిలిన వారు సభ్యుల పోస్టుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే స్రూటీని కమిటీలో సుమారు 70 మంది వరకు అర్హులుగా తేల్చినట్టు తెలుస్తోంది. కమిటీ సభ్యులతోపాటు చైర్మన్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన 70 మంది పేర్లను స్రూటీని కమిటీ ఫైనల్ చేసింది. అయితే అందులో చైర్మన్‌తోపాటు మరో 8 మంది సభ్యుల ఎంపిక కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను గవర్నర్‌కు పంపించాల్సి ఉంది. అయితే కొద్ది రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)ని సందర్శించిన సంగతి తెలిసిందే. యూపీఎస్సీ సభ్యులు, చైర్మన్ ఎంపిక మాదిరిగానే ఇక్కడ టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల ఎంపికను చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సుమారు 70 మంది వరకు టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులుగా ఉండటానికి అర్హత ఉన్నవారు ఉన్నట్టు తేలింది. వారిలో ఒకరిని చైర్మన్‌గా మరో 8 మందిని సభ్యులుగా ఎంపిక చేయాల్సి ఉంటుంది.

**చైర్మన్‌గా మాజీ ఐపిఎస్ మహేందర్‌రెడ్డి!**

టీఎస్‌పీఎస్సీ కొత్త చైర్మన్‌గా మాజీ డీజీపీ, మాజీ ఐపీఎస్ అధికారి మహేందర్ రెడ్డి పేరును గవర్నర్‌కు పంపించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. చైర్మన్‌తోపాటు మరో 5 నుంచి 8 మంది సభ్యులను కూడా ఎంపిక చేసే యోచనలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి కమిషన్ కొత్త చైర్మన్‌గా ఎంపిక చేస్తే నిరుద్యోగుల నుంచి కూడా వ్యతిరేకత రాదని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆయననే చైర్మన్‌గా ఎంపిక చేయడానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నట్టు సమాచారం.

## విశ్వాసంతో గెలిపించారు.. హామీలన్నీ అమలు చేస్తాం

**ప్రతిపక్షాల విమర్శలు తొందరపాటుతనం**

**టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సమావేశం..**

**దీపాదాస్ మున్షీ హాజరు**

**మేనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్‌బాబు,**

**ప్రవీణ్ చక్రవర్తి ప్రత్యేక చర్చ**





**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆత్మగౌరవంగా బ్రతుకగలమని విశ్వాసంతో ప్రజలు గెలిపించారు వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా హామిలన్నీ అమలు చేస్తామని శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్,పరిశ్రమలు, ఐటి,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం టిపిసిసి మేనిఫెస్టో కమిటి సమావేశం గాంధీభవన్‌లో శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ ఏఐసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ ప్రవీణ్‌చక్రవర్తి ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఏఐసిసి కార్యదర్శులు రోహిత్‌చౌదరి, మన్సూర్ అలీఖాన్,ఎమ్మెల్సీ టిపిసివర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ప్రతిపక్షపార్టీలు చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయని శ్రీధర్‌బాబు మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అమలు చేసే సంక్షేమ అభివృద్ధిపథకాలపై కూడా మేనిఫెస్టో మాజీ మంత్రి చిదంబరం అధ్యక్షతన రూపకల్పన చేస్తున్నారని శ్రీధర్‌బాబు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి అనుత్పాదక రంగాలపై నాసిరకమైన నిర్మాణాలు చేయడంతో రాష్ట్రం దివాళా తీసిందని అయినా ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయ దానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన రెండో రోజునే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పదిలక్షల ఆరోగ్య పథకం ప్రవేశపెట్టామని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టోను అందించి ప్రజల మనస్సులను గెలుచుకున్నామని రాష్ట్రంలో అన్నింటికంటే మంచి ఆచరణయోగ్యమైన మేనిఫెస్టో ను ఇవ్వగలిగామని శ్రీధర్‌బాబు చెప్పారు. మేం ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేసేందుకు అమలు చేసేదిశగా దశల వారిగా అడుగులు వేస్తున్నామని త్వరలోనే అన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ఏఐసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోను లోక్‌సభ ఎన్నికల్లో ప్రమాణికంగా తీసుకుంటున్నామని తెలిపారు. వ్యాపారులకు, ప్రభుత్వంలో ఉండే నాయకులు అధికారుల మధ్య సన్నిహిత సంబంధాలు పరస్పరప్రయోజనాల సంబంధాలు లేని ఆర్థిక వ్యవస్థ రూపొందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటందని అన్నారు. ప్రజావసారలకు ప్రాధాన్యత ఇవ్వాలి క్రోని క్యాపిటలిజమ్‌కు దూరంగా ఉండాలని ఆ దిశలోనే మేనిఫెస్టో రూపొందిస్తామని సూచించారు తెలంగాణ మేనిఫెస్టో ఆచరణ యోగ్యంగా వుందని దేశంలోని పేదల ఆర్థిక ఉన్నతికిదోహదం చేస్తుందని ఆయనతెలిపారు.

## జౌకుల కొత్తపల్లి షిర్డీ ఆలయ చైర్మన్ కృష్ణారావు మృతి



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** అమడగూరు మండలం జౌకుల కొత్తపల్లి గ్రామ షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ కొర్రపాటి కృష్ణారావు ఈ నెల 15న మృతి చెందారు. ఈ విషయాన్ని ఎల్ఐసీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

2003లో ఆలయ నిర్మాణానికి కుటుంబం తరపున భూమిని కేటాయించడంలో ముఖ్య భూమికతో పాటు, రాజస్థాన్ నుండి విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2008 నుండి ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కృష్ణారావు ఆధ్వ ర్యంలో గ్రామం అన్ని విధాలుగా పురోగ మించింది. 1980- 90 మధ్య గ్రామానికి వీధి దీపాలు, స్కూలు అభి వృద్ధి, రోడ్డు, బస్సు సౌకర్యం ఏర్పాటుకు విశేష కృషి చేశారు. ఎల్ఐసీలో ఎఒగా రిటైర్ అయ్యారు.

## సెమీస్‌కు చేరిన జకోవిచ్, కొకోగాఫ్‌లు



**మెల్‌బోర్న్, జనవరి 23:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ నొవాక్ జకోవిచ్‌కు ఎదురన్నదే లేకుండాపోయింది. మంగళవారం జరిగిన క్వార్టర్స్‌లో టేలర్‌ఫ్రిట్జ్‌ను చిత్తుగా ఓడించిన జకో 11వ సారి సెమీస్‌కు దూసుకువెళ్లాడు. అమెరికా టీనేజర్ కోకో గాఫ్ మహిళల సింగిల్స్‌లో సెమీస్‌కు చేరింది. 7-6, 6-7,.6-2తో మర్టాకొస్యుక్‌ను ఓడించింది. ఆమెకు ఇది తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీస్ కావడం విశేషం. జకోవిచ్, టేలర్‌లు తొలిసెట్‌నుంచి హోరాహోరీగా తలపడ్డారు. మొదటి రౌండ్‌లో టేలర్ మూడుబ్రేక్‌పాయింట్లు కాపాడుకున్నాడు. అయినప్పటికీ జకో తొలిసెట్ గెలుచుకోగా రెండోసెట్‌లో టేలర్‌పైచేయి సాధించాడు.ఆతర్వాత జరిగిన రెండు సెట్లలో వరల్డ్‌నంబర్‌వన్ జకోవిచ్ తన మారునకషాట్లతో విరుచుకుపడ్డాడఉఏ. చివరకు 7-6, 4-6, 6-2,6-3తో మ్యాచ్‌ను ముగించాడు. దాంతో రోజర్ ఫెదరర్ తర్వాత అంతర్జాతీయ టెన్నిస్‌లో 700వ హార్ట్‌కోర్డు విజయం నమోదుచేసిన ఆటగాడిగా జకోవిచ్ రికార్డుసాధించాడు. ఇక యుఎస్ ఓపెన్ విజేత అయిన కొకొ గాఫ్ క్వార్టర్స్‌లో చెలరేగింది. మూడుగ ంటలపాటుసాగిన మ్యాచ్‌లో మర్టా కొస్యుక్‌ను 7-6,6-7,6-12తో చిత్తుచేసింది.

## ఐసిసి వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్ కెప్టెన్‌గా రోహిత్‌శర్మ

**మరో ఐదుగురు భారత క్రికెటర్లకు చోటు**



**దుబాయి, జనవరి 23:** వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్‌ను అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి ప్రకటించింది. ప్రపంచకప్‌లో అదరగొట్టిన టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను వార్షిక జట్టుకు సారధిగా ఎంపికచేసింది. ఏడాది వనయవధిలో నిలకడగా ఆడిన 11 మందిని ఐసిసి వార్షిక ఉత్తమ జట్టుకు ఎంపికచేస్తున్నది. ఈ టీమ్‌లో మొత్తం ఆరుగురుభారత ఆటగాళ్లకు అవకాశం దకినకందంటే మనోళ్లు ఏస్థాయిలో ఆడారో అర్థంచేసుకోవచ్చు. శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, మహ్మద్‌షిరాజ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్‌షమీలకు వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో చోటు దక్కింది. ట్రావిస్ హెడ్(ఆస్ట్రేలియా) న్యూజిలాండ్‌నుంచి డారిల్ మిచెల్, దక్షిణాఫ్రికా వికెట్‌కీపర్ హెన్రిచ్ క్లాసెన్, దక్షిణానరఫికానుంచి మార్కో జాన్సన్; ఆస్ట్రేలియా జట్టులో ఆడమ్ జంపాలు జట్టులో మిగిలిన సభ్యులు.ప్రపంచకప్‌లో రోహిత్‌శర్మ సారథ్యంలో టీమిండియా వరుసగా పది విజయాలు సాధించి ఫైనల్‌కువెళ్లింది. రోహిత్ బ్యాటర్‌గాను అదరగొట్టాడు. 11 మ్యాచ్‌ల్లో 597 పరుగులుచేసి టోర్నీలో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో విరాట్‌కోహ్లీ 765పరుగులతో టాప్‌లో ఉన్నాడు. మరోవైపు ఐసిసి వార్షిక ఉత్తమ టెస్టుజట్టులో ఇద్దరుభారత ఆటగాళ్లకు మాత్రమే అవకాశం వచ్చింది. స్టార్ నరకికెటర్లు రోహిత్‌శర్మ, కోహ్లీలకు చోటు దక్కలేదు. టీమిండియానుంచి రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లకు మాత్రమే అవకాశం వచినచంది. డబ్లునయటిసి ఛాంపియన్‌షిప్‌లో ఆస్ట్రేలియాను ఛాంపియన్‌గా నిలిపిన పాట్‌కమిన్స్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది. ఆసీస్‌కే చెందిన అలెక్స్ కేరీని వికెట్‌కీపర్‌గా పరిగణించింది. ఐసిసి టెస్ట్ టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో ఉస్మాన్ ఖవాజా(ఆస్ట్రేలియా) శ్రీలంకనుంచి దిముత్‌కరుణరత్నె, న్యూజిలాండ్‌నుంచి కేన్ విలియమ్సన్, ఇంగ్లండ్‌నుంచి జోరూట్, ఆస్ట్రేలియానుంచి ట్రావిస్ హెడ్, భారత్‌నుంచి రవీంద్రజడేజా, ఆస్ట్రేలియానుంచి అలెక్స్‌కేరీ, ఆసీస్ కెప్టెన్ పాట్‌కమిన్స్, భారత్‌నుంచి రవిచంద్రన్ అశ్విన్, ఆసీస్‌నుంచి మిచెల్‌స్టార్క్, ఇంగ్లండ్‌నుంచి స్టువర్ట్‌బ్రాడ్‌లుమాత్రమే ఉన్నారు.

## అయోధ్య అంశం తర్వాత బిజెపికి ఓట్లు పెరిగే అవకాశం

**అధిష్ఠానం ఆదేశిస్తే తన కుమారుడు**

**అమిత్‌రెడ్డి.. సోనియాగాంధీపై పోటీ చేస్తారు**

**బిఆర్ఎస్‌లో కంఫర్ట్‌గా ఉన్నాను..**

**పార్టీ మారాల్సిన అవసరం లేదు: గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 23:** అయోధ్య అంశం తర్వాత బిజెపికి కొన్ని ప్రాంతాల్లో రెండు నుంచి మూడు శాతం మేర ఓట్లు పెరిగే అవకాశం ఉందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాసనమండలిలోని తన ఛాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీతో పాటు అభ్యర్థులను చూసే ఓటు వేస్తారన్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే తన కుమారుడు అమిత్‌రెడ్డి పోటీ చేస్తారన్నారు. భువనగిరి, నల్లగొండ ఎక్కడ టికెట్ ఇచ్చినా అమిత్‌రెడ్డి పోటీ చేస్తారని స్పష్టం చేశారు. అలా కాకుండా, ఒకవేళ అధిష్ఠానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా కూడా వారి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. నల్లగొండ నుంచి సోనియాగాంధీ పోటీ చేస్తే అక్కడి నుంచి తన కుమారుడు అమిత్‌రెడ్డి ఆమెపై పోటీ చేస్తారన్నారు. ఇందిరాగాంధీ మీద జైపాల్‌రెడ్డి పోటీ చేసిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కెఆర్ఎంబీ పరిధిలోకి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు భారీ నష్టం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కెఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్లకుండా చూడాల్సి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తాను బిఆర్ఎస్ పార్టీలో కంఫర్‌గా ఉన్నానని, పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఇప్పుడు అధికారంలో లేదని, ఇలాంటి కష్టకాలంలో క్యాడర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి చేసిన మా పార్టీకి చెందిన మంత్రులు కూడా భారీ తేడాతో ఓడిపోయారని గుర్తు చేశారు. ఓటమికి వ్యక్తులు కారణం కాదని, పరిస్థితులు, వ్యతిరేక ప్రభావం వల్ల ఓటమి జరిగిందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నందున నల్లగొండ జిల్లా సాగు, తాగు నీటికి ఉపయోగపడే ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పలు ప్రాజెక్టులు ముగింపు దశకు వచ్చాయని, వాటిని పూర్తి చేయించాలని మంత్రి ఉత్తమ్‌ను కోరారు.

## మరో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు

**కోస్గి పాలిటెక్నిక్‌ను ఇంజినీరింగ్ కాలేజీగా ఉన్నతీకరిస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగలో నియోజకవర్గం లోని కోస్గిలో కొనసాగుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగన కాలేజీగా ఉన్నతీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన మెమోను విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. ప్రస్తుతం కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కొనసాగుతున్న డిప్లమా కోర్సులు కొనసాగనున్నాయి. పూర్తి వివరాలను త్వరలోనే మరో ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టం చేసే అవకాశం ఉంది.

## రవిశాస్త్రికి సికెనాయుడు జీవనసాఫల్య పురస్కారం

**నమన్ అవార్డుల విజేత క్రికెటర్లకు బహుమతులు**





**హైదరాబాద్, జనవరి 23:** నమన్ అవార్డుల పేరిట బిసిసిఐ ప్రతి ఏటా ఇస్తున్న పురస్కారాలుప్రకటించింది. భారత మాజీ ఆల్‌రౌండర్, హెడ్‌కోచ్ రవిశాస్త్రికి కల్నల్ సికెనాయుడు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోనిర్వహించిన కార్యక్రమంలో బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ సెక్రటరీ జైషా ఆయనకు అవార్డును బహూకరించారు. భారత క్రికెట్‌కు రవిశాస్త్రి చేసినసేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందించినట్లు వారు వెల్లడించారు. 1981నుంచి 1992 మధ్య 80 టెస్టులు, 150 వన్డేలు ఆడిన శాస్త్రి కెరీర్‌లో ఎన్నో రికార్డులు సాధించారు. రిటైర్మెంట్ అనంతరం వ్యాఖ్యాతగా మారిన ఆయన 2014 నుంచి 2016 వరకూ ఇండియా క్రికెట్‌జట్టుకు డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనతోపాటు మాజీ దిగ్గజం ఫరూక్ ఇంజనీర్‌కూడా ఈ అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా 2022-23కు గాను పాలీ ఉమ్రిగర్ పేరిట ఇచ్చే అవార్డుకు ఉత్తమ క్రికెటర్‌గా శుభ్‌మన్‌గిల్ నిలిచాడు. జస్‌ప్రీత్‌బుమ్రా (2021-22), రవిచంద్రన్ అశ్విన్ (2020-21)మహ్మద్ షమీ (2019-29)లకుగాను ఈ అవార్డులు వచ్చాయి. ఉత్తమ మహిళాక్రికెటర్‌గా 2020-21, 021-22సంవత్సరానికి స్మృతి మంధాన నిలిచింది. 2019-20, 2022-23 సంవత్సరాలకుగాను దీప్తిశర్మకు అ అవార్డు లభించింది. వివిధ విభాగాల్లో పలువురు క్రికెటర్లు, మాజీలకు సైతం అవార్డులు లభించాయి. ఉత్తమ అంపైర్‌గా 2019-20సంవత్సరానికి పద్మనాభన్ 200-21 సంవత్సరానికి బ్రిందా, 2021-22 సంవత్సరానికి జయరామన్ మదన్‌గోపాల్ 2022-23 సంవత్సరానికి రోహన్ పండిట్‌లకు అవార్డులు లభించాయి. ఇక మహిళల్లో అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్లుగా 2019-20లో పూనమ్ యాదవ్, 2020-21 సంవత్సరానికి జలన్ గోస్వామి, 2021-22 సంవత్సరానికి రాజేశ్వరి గైక్వాడ్, 2022-23 సంవత్సరానికి దేవికా యాదవ్‌లు ఎంపికయ్యారు. ఇక వన్డేల్లో మహిళల్లో అత్యధిక పరుగులుచేసిన వారిలో 2019-20 సంవత్సరానికి పూనమ్ రౌత్, 2020-21 సంవత్సరానికి మిథాలిరాజ్, 2021-22 సంవత్సరానికి హర్మన్‌ప్రీత్‌కౌర్, 2022-23 సంవత్సరానికి జెమీమా రోడ్రిగ్స్‌లు ఎంపికయ్యారు. ఇక టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన వారికి దిలీప్ సర్దేశాయ్ అవార్డును బహూకరించారు. వీరిలో 2022-23 సంవత్సరంలో రవిచంద్రన్ అశ్విన్‌కు రాగా యువక్రికెటర్ యశస్వి జైస్వాల్‌కు అత్యధిక పరుగులుచేసిన క్రికెటర్‌గా అవార్డు వచ్చింది. అలాగే బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూట్ వుమన్ క్రీడాకారుల్లో ప్రియాపూనియా (2019-20), 2020-21కి షెఫాలీవర్మ, 2021-22 సబ్బినేని మేఘన, 2022-23కు అమన్‌జోత్‌కౌర్‌లు ఎంపికయ్యారు. ఇక బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూట్ మెన్ విభాగంలో 2019-20కిగాను మయాంక్ అగర్వాల్, 2020-21కి అక్షర్‌పటేల్, 2021-22కు శ్రేయస్ అయ్యర్, 2022-23కు యశస్విజైస్వాల్ ఎంపికయ్యారు.

## బిగ్‌బాస్‌లో ఛాన్స్ అంటూ మోసం

**నటి స్వప్నాచౌదరి నుంచి రూ. 2.50 లక్షల వసూలు**

**జూబ్లీహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు**

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** తెలుగు బుల్లితెర అత్యంత విజయవంతమైన రియాలిటీ షో బిగ్‌బాస్, ఇప్పటివరకు ఏడు సీజనున్ల జయప్రదంగా పూర్తి చేసుకున్న ఈ షోలో పాల్గొనేందుకు ఎంతోమంది ఉవ్విళ్లురుతుంటారు. సరిగ్గా ఈఅంశమే మోసగాళ్లకు ఊతమిస్తుంది. ఈనేపథ్యంలో బిగ్‌బాస్‌లో అవకాశం ఇప్పిస్తానంటూ తన నుంచి 2.50లక్షలు వసూలు చేశారని ప్రముఖ యాంకర్, నటి స్వప్నాచౌదరి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అనంతరం తాను ఎలా మోసపోయాననేది సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాకు వివరించారు. 'నేను యాంకర్‌గా సినీ నటిగా సొంతంగానే ఎదిగాను. బిగ్‌బాస్‌షోలో కనబడి అందరికీ సర్ప్రైజ్ ఇవ్వాలని అనుకన్నాను. ఈ క్రమంలో మొదట సత్య అనే వ్యక్తిని కలిశాను. సత్యనాకు తమ్మలి రాజు అనే వ్యక్తిని పరిచయం చేశాడు. అనంతరం వారు మీప్రొఫైల్ బాగుంది అల్రెడీ మీ ప్రొఫైల్‌ను బిగ్‌బాస్ నిర్వాహకులకు పంపించాము. ఒక ఐదు లక్షలు రెడీచేసుకుండి అని చెప్పారు. నాకు అనుమానం వచ్చి,ఐదులక్షలు ఎందుకని ప్రశ్నించాను. బిగ్‌బాస్‌షోకి వెళ్తున్నారు కాబట్టి మీకు పబ్లిక్ రిలేషన్స్ (పిఆర్), కాస్ట్యూమ్స్ అవసరం అవుతాయని చెప్పారు. దాంతో నేను పిఆర్ కావాలనుకుంటే మా ఫ్రెండ్ తల్లాడ సాయికృష్ణ ఉన్నాడని చెప్పారు.

# 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' సాంగ్ రిలీజ్

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్... తనికెళ్ళ భరణి, సుహాసిని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణిమాలిక్ సంగీతం అందిస్తున్నారు.. కెకెఆర్, బాలరాజ్



సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీని నిర్మించారు.. తాజాగా మంగళవారం కళ్యాణి మాలిక్ స్వరపరిచి, సింగర్ సునీతతో కలిసి పాడిన అందమైన ప్రేమ గీతం నిజామా..పాటను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నా స్నేహితుడు బాల దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి పాటను విడుదల చేసి ఇపుడ చూశానని, చాలా మెలొడియస్‌గా ఉందన్నారు.. చాలా బాగా చిత్రీకరించారని అన్నారు.. ఈపాటను విడుదల చేయటం సంతోషంగా ఉందని తెలిపారు. కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం మంచి విజయం సాధించాలనికోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, రామ్‌గోపాల్ వర్మగారి శివ చిత్రం నాకు దర్శకుడు అవటానికి మంచి స్ఫూర్తినిచ్చిందన్నారు.. ఈచిత్రం రొమాంటిక్ మూవీగా రూపొందుతోందన్నారు. త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని తెలిపారు.

# 'సిద్ధార్థ్ రాయ్' లాంటి సినిమా తీయాలంటే ధైర్యంకావాలి: యండమూరి

పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు.. దీపక్ సరోజన సిద్ధార్థ్ రాయ్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వీ.. ఈచిత్రంతో దర్శకు డిగా పరిచయం అవుతున్నారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, నిహాన్, విహాన్ క్రియేషన్స్ బ్యానర్లపై జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తు న్నారు.. యువతను ఆకట్టుకునే ప్రోమోలతో ఇప్పటికే ఈచిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.. టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. మంగళవారం ఈసినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, దర్శకుడు సాయి రాజేష్, వీరశంకర్, లక్ష్మీభూపాల



ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. యండమూరి మాట్లాడుతూ, దర్శకుడు యశస్వీ తను నమ్మిందే బలంగా తీసే క్రియేటర్ అన్నారు. సిద్ధార్థ్‌రాయ్ లాంటి సినిమా ఇంతవరకు తెలుగులోనే కాదు.. ఏ భాషలోనూ రాలేదన్నారు. ప్రతి మనిషిలో రెండుకాన్సెప్ట్‌లు ఉంటాయని, ఇలాంటికాన్సెప్ట్ తీయాలంటే చాలా ధైర్యం ఉండాలన్నారు. ఇలాంటి సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందని తెలిపారు. హీరో, హీరోయిన్ అద్భుతంగా నటించారని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. దర్శకుడు సాయి రాజేష్, రచయిత లక్ష్మీభూపాల, దర్శకుడు వీరశంకర్, హీరో దీపక్ సరోజ్, హీరోయిన్ తన్వీనేగి, దర్శకుడు వి,యశస్వీ, నిర్మాత ఫణి తదితరులు మాట్లాడారు.

# 'మూడో కన్ను' రెడీ

సెవెన్‌స్టార్ క్రియేషన్స్ , ఆడియన్స్ పల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ ద్వారా ప్లాన్‌బి దర్శకుడు కెవి రాజమహి , సునీత రాజేందర్ దేవులపల్లి నిర్మిస్తున్నచిత్రం 'మూడోకన్ను' అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ అంథాలజీ చిత్రానికి నలుగురుకొత్త దర్శకులైన సూరత్ రాంబాబు, కె.బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్ మావిటి సాయి సురేంద్రబాబు వీళ్లని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు.. ఈవెంట్‌లో హీరోశ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రొడ్యూసర్, రాజ్‌మహి నాకు బాగా తెలిసినవారన్నారు. ఎప్పట్నుంచో ఆయన నాకు



తెలుసు సినిమాల్లో అన్నారు. కానీ కథను నమ్మి సునీత రాజేందర్ , కెవి రాజమహి నిర్మాతగా వచ్చారన్నారు.. ఈసినిమా మంచి మంచి కాన్ఫిడెన్స్ ఉందని,మంచి సక్సెస్ అవుతుందన్నారు. చిన్న సినిమాలే పెద్ద సక్సెస్ సాధిస్తాయన్నారు. ఈట్రైలర్ చాలా బాగుందన్నారు. దర్శకుడు, నటుడు వీరశంకర్ మాట్లాడుతూ, కెవి రాజమహి ఒక దర్శకుడుఅయి ఉండి తానుకొత్తగా నలుగురు



దర్శకులను పరిచయం చేయటం గొప్ప విషయమన్నారు. తాను రాసే కథలు ఒక రియల్ ఇన్సిడెంట్ ద్వారా ఉంటాయన్నారు.. మంచి మెసేజ్‌తో కడిన కథలతో ఉంటాయన్నారు.. ఈసినిమాలో నేను కూడ నటించానని అనాననరు. సినిమా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు.
కార్యక్రమంలో మాధవీలత, పలు పాత్రల్లో నటించిన సూర్య, మహేష్‌రెడ్డి, నిరోషా, కౌశిక్ రెడ్డి, ప్రదీప్ రుద్ర, దయానందరెడ్డి, శశిధర్ కౌరి, దేవి ప్రసాద్, మాధవి, చిత్రం శ్రీను, సత్యశ్రీ, మధు, దివ్య, వీరశంకర్, రూప, నిర్మాతలు కెవి రాజమహి, సునీత



న్యూ ఫొటో లుక్: దియా మిర్జా

# నిర్మాత ఎస్కేఎన్‌కు ఐకాన్‌స్టార్ పరామర్శ

వైవిధ్యమైన కథలతో, కమర్షియల్ చిత్రాలను నిర్మిస్తూ అభిరుచి గల నిర్మాతగా గుర్తింపుపొందిన నిర్మాత ఎస్‌కెఎన్.. ఇటీవల ఆయన తన తండ్రినికోల్పోయారు.. ఇంకా ఎస్కేఎన్, అతని కుటుం బం అంతా తన తండ్రి మరణంతో బాధలోనే ఉన్నారు. మంగళవారం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హైదరాబాద్‌లోని ఎస్‌కెఎన్ నివాసానికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు.. మొదట్నుంచి అల్లు



అర్జున్ ప్రతిభ, అంకితభావానికి అమితమైన ఆరాధకుడు అయిన ఎస్‌కెఎన్ ఆయన్నిచాలా గౌరవించేవారు.. మంగళవారం బన్నీ తన ఇంటికి రావటం ఎస్‌కెఎన్‌కు ఓదార్పునిచ్చింది. ఇలాంటి కష్టతరుణంలో తన ఇంటికి వచ్చి ధైర్యంచెప్పిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌గారికి కృతజ్ఞతలు అని ఆయనతెలిపారు..

# 26న రాబోతున్న 'ప్రేమలో'

చందు కోడూరి హీరోగా, చరిష్మా శ్రీఖర్ హీరోయిన్‌గా డ్రీమ్‌జోన్ పిక్చర్స్ బ్యానర్‌పై 'ప్రేమలో'.. అనే చిత్రాన్ని నిర్మించారు. చందు కోడూరి స్వీయ దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని రాజేష్ కోడూరి నిర్మించారు. జనవరి 26న విడుదలకానుంది.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ నటుడు శివాజీరాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హీరో, దర్శకుడు చందు కోడూరిమాట్లాడుతూ, నాకు ఇండస్ట్రీలో ఉండటమే ఆనందం అన్నారు. ఇంతవరకు సరైన గుర్తింపు లేకపోయినా ఇక్కడే ఉన్నానని తెలిపారు. ఈచిత్రంలో దర్శకుడిగా పరిచయం కాబోతు



న్నానని తెలిపారు. హీరోగా, దర్శకుడిగా చేసిన ఈమూవీ ట్రైలర్‌ను శివాజీరాజా గారు రిలీజ్ చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఆయన ఈచిత్రంలో అద్భుతంగా నటించారని తెలిపారు.. ఈసినిమా కోసం టీం అంతా కష్టపడిందన్నారు.. హీరోయిన్ చరిష్మా శ్రీకర్‌చక్కగానటించారని అన్నారు. నిర్మాతగా మా అన్నయ్య రాజేష్ ఈసినిమా కోసం డబ్బు పెట్టటమే కాకుండా ఓ మేనేజర్‌గా కష్టపడ్డారని అన్నారు. ఈచిత్రం పెద్ద హిట్ అయితే ముమ్ముందు ఇంకెంతోమందికి ఉపాధి కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో నటుడు శివాజీరాజా, నటుడు బోగిరెడ్డి శ్రీనివాస్, సంగీత దర్శకుడు సందీప్, లిరిక్ రైటర్ సత్య తదితరులు మాట్లాడారు.

# మరో ఎపిక్ అడ్వెంచర్ 'జై హనుమాన్' ప్రీప్రొడక్షన్ స్టార్ట్

ప్రపంచవ్యాప్తంగా హను-మాన్ చారిత్రాత్మక విజయం తర్వాత విజనరీ దర్శకుడు ప్రశాంత్ వర్మ దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందారు..ఈ క్రియేటివ్ డైరెక్టర్, ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు) నుంచి మరోఎపిక్ అడ్వెంచర్‌ను మన ముందుకు తీసుకువస్తున్నారు.. ప్రీక్వెల్ ముగింపులో ప్రశాంత్‌వర్మ జైహనుమాన్ అనే సీక్వెల్‌ను అనౌన్స్‌చేశారు. భారీస్థాయిలో తెరకెక్కనున్న ఈ సీక్వెల్‌కు సంబంధించి దర్శకుడు ఇప్పటికే స్క్రిప్టును తయారు చేసుకున్నారు.. ఇది లార్జన్ దెన్ లైఫ్ కథతో భారీ కాన్వాస్... అగ్రశ్రేణి ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందించ బోతోంది. ప్రీప్రొడక్షన్ ప్రారంభించటానికి ప్రశాంత్‌వర్మ గొప్ప



సందర్భాన్ని ఎంచుకు న్నారు. అయోధ్య రామాలయ ప్రారం భోత్సవం రోజున ప్రశాంత్‌వర్మ హైదరాబాద్‌లోని హనుమాన్ ఆలయం లో యాగంలో పాల్గొన్నారు. ప్రాజెక్టు కోసం ఆశీర్వాదం తీసుకోవటానికి సినిమా స్క్రిప్టును హనుమంతుని విగ్రమం ముందు ఉంచారు. ప్రీప్రొడక్షన్ ప్రారంభించటానికి ఇంతకంటే మంచి సందర్భం తమకు లభించదని వారు భావించారు. రెండు పోస్టర్లను విడుదల చేశారు. ఒకటి ప్రశాంత్‌వర్మ హనుమంతుని ముందు నిలబడి స్క్రిప్టును పట్టుకున్నట్టు చూపిస్తే, మరొకటి సీక్వెల్ ప్రకటించిన హను-మాన్ నుంచి చివరి సీక్వెన్స్‌ను చూపుతుంది.. ఈ మాగ్నమ్ ఓపస్ సంబంధించిన మరిన్ని వివరాలుత్వరలో తెలియజేస్తామన్నారు.

# ఈనెలలోనే 'బిఫోర్ మ్యారేజ్' రిలీజ్



తెలుగు తెరపై మరో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రాబోతోంది... యూత్ ను ఎట్రాక్ట్ చేసే కథతో పాటు మెసేజ్ ఇస్తూ తెరకెక్కినచిత్రం బిఫోర్‌మ్యారేజ్. మూడు దశాబ్దాల క్రితం సుజన ఆర్ట్స్ బ్యానర్‌పై టార్జాన్‌సుందరి, ప్రేమ ఘర్షణ, సంసార వీణ, వంటి చిత్రాలను నిర్మించిన వై.నాగేశ్వర్ రెడ్డి తనయుడు ఎద్దుల జగదీశ్వర్‌రెడ్డి నిర్మాతగా పరిచయం అవుతున్నారు. హనుమ క్రియేషన్స్‌పై నిర్మిస్తున్నారు. భరత్-నవీన్ రెడ్డి హీరో హీరోయిన్లుగా శ్రీధర్‌రెడ్డి అటాకుల దర్శకత్వం వహిస్తున్నా రు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న ఈచిత్రం విడుదల కానుంది.. సుమారు 100 థియేటర్లలో విడుదల చేయనున్నారు. తాజాగా ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, గత ఏడాది చిన్న సినిమాల హవా సాగిందన్నారు. ఈ ఏడాది హనుమాన్ చిత్రంకొన సాగించిన ప్రభంజనం మాదిరిగానే ఈసినిమా కూడ హిట్టవ్వాలని అన్నారు. ట్రైలర్ చూస్తే యూత్‌కు మంచి మెసేజ్ ఇచ్చినట్టు తెలుస్తోందన్నారు. పాటలు బాగున్నాయని తెలిపారు. మంచి విజయం సాధించాలని యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. మరో అతిథి నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ, ఈసినిమా యూత్‌ను బాగా ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీధర్‌రెడ్డి, నిర్మాత ఎద్దుల జగదీశ్వర్‌రెడ్డి, హీరో భరత్, హీరోయిన్ నవీన రెడ్డి, నటి అపూర్వ తదితరులు మాట్లాడారు.

# 'ఇది నా పూర్వజన్మ సుకృతం'



విజువల్ ఎఫెక్ట్స్ రంగంతోరెండున్నర దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగి, ఈ క్రాఫ్ట్‌లో గ్రాఫిక్స్ మాంత్రికుడు గా పేరొందిన ఉదయ్‌కృష్ణ హనుమాన్ చిత్రానికి తను పనిచేసే అవకాశం రావటం నా పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు.. ఈమేరకు ఎంతోభావోద్వేగానికి లోన య్యారు.. భారత చలన చిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా హనుమాన్ చిత్రానికి పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రశాంత్‌వర్మకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.. కాగా హనుమాన్ చిత్రం ఈనెల 12న థియేటర్లలోవిడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.. కథనాలకు ఉదయ్‌కృష్ణఅందించిన గ్రాఫిక్స్ హైలెట్‌గా నిలిచాయి.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైంది..మరిన్ని భాషల్లో విడుదల చేయటానికి కూడ సన్నాహాలుచేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రం విజయం సాధించటం పట్ల విజయ్ సంతోషం వ్యక్తంచేశారు.. ఈచిత్రం కోసం తాను పడిన కష్టమంతా మరిచిపోయేలా చేస్తోందన్నారు.

# లావణ్య త్రిపాఠి 'మిస్ ఫర్ఫెక్ట్' ట్రైలర్

సూపర్ హిట్ వెబ్‌సిరీస్‌లు అందఇస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందు తున్న డిస్నీప్లస్ హాట్‌స్టార్ మిస్ ఫర్ఫెక్ట్.. అనే మరో సరికొత్త సిరీస్‌ను ప్రేక్షకులముందుకు తీసుకొస్తోంది. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి, అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలకపాత్రల్లో నటించకారు. మిస్ ఫర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు.. లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ, అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం రోజున ట్రైలర్‌ను విడుదల చేయటం హ్యాపీగాఉందన్నారు.. ఇలాంటి స్క్రిప్టు దొరకటం చాలా రిలీఫ్‌గా ఫీలయ్యానని తెలిపారు. శ్రుతి, ఫ్రాన్సిస్ ఇద్దరు మంచి స్క్రిప్టును అందించారన్నారు. ఎంతో బాగా ఎంజాయ్ చేశానని అనాననరు. సుప్రియగారితో సొగ్గాడే



చిన్నినాయనాచేశానని, ఆసినిమా చాలా పెద్దహిట్ అయ్యిందన్నారు.. ఇది కూడ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. టైటిల్‌కు తగ్గట్టే వెబ్‌సిరీస్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైటర్ ఫ్రాన్సిస్ థామస్, రైటర్ శ్రుతి రామచంద్రన్, ఎడిటర్ రవితేజ గిరిజాల, సినిమాటోగ్రాఫర్ ఆదిత్యజవ్వాది, క్రియేటివ్ ప్రొడ్యూసర్ అధిన్ అయ్యర్, నటి ఝాన్సీ, నటి అభిజ్ఞ, యాక్టర్ మహేష్ చిట్టా, యాక్టర్ రోషన్, కేశవ్, దర్శకుడు విశ్వక్ ఖండేరావ్, నిర్మాత సుప్రియ యార్లగడ్డ, హీరో అభిజీత్ తదితరులు మాట్లాడారు.

# గూడెం దాటి హిమాలయాల వైపు..




ఆడపిల్లకు చదువేంటి? కులం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆమె భయపడలేదు. నెలసరి రోజుల్లో ప్రత్యేక గుడిసెల్లో బందీ కావాలన్నారు. ఆమె చూపు మాత్రం ఆ గూడెం దాటి హిమాలయాల వైపు మళ్లింది. కట్టుబాట్లనీ, అనాచారాలనీ ఎదిరించి ధైర్యంగా వేసిన అడుగులు మడావి కన్నీబాయిని తెలంగాణ అడ్వెంచర్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌ని చేశాయి. త్వరలో ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఆమె గూర్చి తెలుసుకుందాం..

కొలాం తెగ నుంచి ధైర్యంగా బయటకొచ్చి చదువుకొనే అమ్మాయిలు చాలా తక్కువ కారణం.. వాళ్ల కఠినమైన కట్టుబాట్లే. నెలసరి మొదలయితే.. ఊరికి దూరంగా పూరి గుడిసెల్లో ఉంచుతారు. అలా ఒంటరిగా ఉండాల్సి వచ్చినప్పుడు పాముకాట్లకి, క్రూరమృగాల దాడులకు బలయ్యే వాళ్లూ ఎక్కువే. అలాంటి తెగ నుంచి వచ్చిన కన్నీబాయి సాహసాలు, పర్వతారోహణ బృందాలకు నాయకత్వం వహిస్తోందంటే ఆశ్చర్యమేగా? కన్నీబాయిది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భీమన్‌గొంది. ఊరి పెద్దలు వద్దంటున్నా తండ్రి సహకారంతో చదువుకుంది. అప్పుడు నాకు పదమూడేళ్లుంటాయి. అమ్మానాన్న ఏదో విషయంలో బాధపడుతున్నారనిపించి విషయమేంటని అమ్మనడిగా. మేం సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని ఎవరో కబ్జా చేశారని చెప్పింది. గ్రామ పెద్దలూ అతనికే వత్తాసు పలికారు. ఇలా కాదని ఓ దరఖాస్తు రాసుకొని ఐటిడిఎ పివో కార్యాలయం ఉన్న ఉట్నూరుకెళ్లా. ఆ వయసులో నా ధైర్యం చూసి ముచ్చటపడిన అక్కడి పివో సౌనరబ్ గౌర్ ఆర్డీవో, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మా గ్రామానికి పంపి.. మా భూమిని మాకుతిరిగి ఇప్పించారు. అప్పుడే నాకు చదువు విలువ తెలిసింది' కన్నీబాయిని బంధువులు, ఊరిపెద్దలు ఆడబిడ్డ ఇలా ఉండటం సరికాదన్నా తనకిష్టమైనక్రీడలవైపు మళ్లింది.

**పత్రికల్లో చూసి...** ఇంటర్ చదువుతున్నప్పుడే కన్నీ తండ్రిని కోల్పోయింది. 2014లో ఆదిలాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజనకేంద్రం వాళ్ల పారాచూట్ వంటి సాహసక్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చారు. అది చూసి కన్నీ ఆ శిక్షణ తీసుకోవడమే కాదు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ అడ్వెంచర్ క్లబ్‌ఆధ్వర్యంలో వాటర్ రాపెల్లింగ్, పర్వతారోహణ ల్లోనూ శిక్షణ తీసుకుంది. అలా 2019లో హిమాలయాలని అధిరోహించింది. 2022లో పంగర్చుల పర్వతారోహణ బృందానికి నాయకత్వమూ వహించింది. ఈ ఘనత సాధించిన తొలి ఆదివాసీ మహిళగా ఆమె రికార్డు సృష్టించింది.



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ స్థాయివాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ మొదటి బహుమతి దక్కించుకుంది. గతేడాది ఆదిలాబాద్‌లోని గాయత్రి జలపాతంలో నిర్వహించిన ప్రపంచస్థాయి వాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ కెప్టెన్‌గా వ్యవహరించింది. వీటికి గుర్తింపుగా తెలంగాణ అడ్వెంచర్ టూరిజం ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌ని చేసింది. నా యాత్రలకు అవసరమైన డబ్బుని ప్రభుత్వం, ఐటిడిఎ, పోలీస్‌శాఖలు అందించేవి. ఎవరెస్ట్ ఎక్కాలన్నది నా కల. నాలానే మా ఆదివాసీ అమ్మాయిలూ ముందుకు రావాలని.. వారికీ ఈ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా అంటోంది కన్నీ. సాహసక్రీడల్లో ఆమె అందించిన శిక్షణతో గిరిజన యువత స్థానికంగా అడ్వెంచర్ క్లబ్‌లు ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారు. ఆమె చేసిన సాహసాలకు గుర్తింపుగా అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం సందర్భంగా మౌంటెన్ లవర్స్ పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అడ్వెంచర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చేతులమీదుగా త్వరలో 'బెస్ట్ అడ్వెంచర్'అవార్డునూ అందుకోనుంది. ❑

# కురులకు గ్రేప్‌సీడ్ ఆయిల్



**కొబ్బరి, బాదం, ఆలివ్ అంటూ కురుల పోషణకి చాలా రకాల నూనెలనే వాడుతుంటాం కదా? ఈసారి గ్రేప్ సీడ్ ఆయిల్‌నీ ప్రయత్నించి చూడండి. శీతకాలంలో జుట్టు రాలడం, చుండ్రు, చిట్లిపోవడం వంటి ఎన్నో సమస్యలకు ఇది చెక్ పెట్టేయగలదు.**

❖ చాలా తేలిగ్గా ఉండే ఈ నూనె చర్మంలోకి త్వరగా ఇంకిపోతుంది. విటమిన్ ఇ, లినోలిక్ యాసిడ్‌లు కురులు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. పాలిఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఈ నూనెలో మెండుగా ఉంటాయి. ఇవి కురులు చిట్లడం తెగడానికి అడ్డుకట్ట వేస్తాయి. అధిక మొత్తంలో ఉండే న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు కురులకు కావాల్సిన పోషణను అందించి వేగంగానే కాదు. దృఢంగా ఎదిగేలా చూస్తాయి.

❖ చలికి మాడు త్వరగా పొడిబారుతుంది. ఫలితమేచుండ్రు. దానికి సూక్ష్మజీవులూ జోడైతే అలర్జీలు వగైరా కూడా పలకరిస్తాయి. పావుకప్పు బాదం నూనెలో స్పూను గ్రేప్ సీడ్ ఆయిల్, రెండు చుక్కల రోజ్‌మెరీ నూనెని కలిపి జుట్టుకి రాయండి. తర్వాత మర్దనా చేస్తే మాడుకు తేమ అంది.. మృతకణాలూ తొలగిపోతాయి.

❖ కప్పు డిస్టిల్డ్ వాటర్‌కి రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ ఆయిల్, నాలుగు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసుకొని జుట్టుకి స్ప్రే చేసుకుంటే సరి. జుట్టు మెత్తగా మారుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



◗ టీ ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువుగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. ◗ తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. ◗ మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గోటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# అప్పుడు వ్యాయామం వద్దు !

**కలతలేని నిద్ర కావాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ ఏవో సమస్యలు.. మరెన్నో ఒత్తిళ్లు ఆఫీస్‌పని, ఇంటిపని.. ఇలా కారణం ఏదైనా ఆడవాళ్లు నాణ్యమైన నిద్రకు దూరమవుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి ఈ సమస్య నుంచి బయటపడాలంటే..**

● క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకుంటే.. మనకు చక్కని నిద్రపడుతుంది.



కానీ ఈ వ్యాయామం సాయంత్రం సమయాల్లో మాత్రం చేయకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి అయ్యి.. రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. అలాగే నిద్రించే రెండు గంటల ముందు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.

● రాత్రి భోజనంలో ప్రొటీన్ ఆహార తీసుకోకుండా ఉంటేనే మేలు. ఎందుకంటే అది జీర్ణం అవడానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకుంటే మంచి నిద్రకు దోహదం చేస్తుంది. నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. లేదంటే ఓ ఏడెనిమిది గుమ్మడి గింజలు తిని చూడండి. ఇవి హాయినిద్రను అందిస్తాయి.

●. ఫోన్ చూస్తూ నిద్రలోకి జారుకోవడం కాకుండా.. నిదురించడానికి గంట ముందే కంప్యూటర్లు, టివిలు, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండండి. లేదంటే వాటి నుంచి వెలువడే నీలికాంతి నిద్రను దూరం చేస్తాయి. సమతులాహారం తీసుకోవటంతోపాటు పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవాలి. అలాగే నిద్రపోయే ముందు శరీరాన్ని,

# ఉదయాన్నే ఇవొద్దు !

**వేగంగా చేసేసుకోవచ్చు అని అల్పాహారంగా కొన్ని త్వరగా చేసుకునేవి ఎంచుకుంటూ ఉంటాం కదూ! కానీ అవి శరీరానికి మేలు చేయకపోగా చేటు చేయొచ్చని తెలుసా ?**

◗ ఓట్స్, చిరుధాన్యాలు.. డైట్‌ను అనుసరించే అమ్మాయిల ఎక్కువ ఎంపిక ఇదే. అల్పాహారంలో వీటిని తీసుకోవడం మంచిది కూడా. అయితే ఇవీ రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటిలో చక్కెరలున్నా.. విడిగా మీరు కలుపుకొన్ని శరీరానికి ఒనగూరే మంచేమీ ఉండదు. చక్కెరలు లేనివి ఎంచుకోండి. తీయదనం కావాలనుకుంటే పండ్ల ముక్కలనో, తేనెనో చేర్చుకుంటే ప్రయోజనం.

◗ ఉదయాన్నే పెరుగు తీసుకుంటే శరీరానికి మేలు చేసే ప్రొబయాటిక్స్ అందుతాయి. రోగనిరోధకతా పెరుగుతుంది. అలాగని రుచి కోసం ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు ఎంచుకోవట్లేదు కదా? వీటిలోనూ చక్కెర, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను జోడిస్తారు. అల్పాహారంలో వీటిని చేర్చుకుంటే గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. బదులుగా పెరుగులో పండ్ల ముక్కలు వేసుకొని ప్రయత్నించండి.

◗. చకాచకా చేసుకోవాలి అనుకున్నప్పుడు బ్రెడ్ ఆపద్బాంధవిలా కనిపిస్తుంది కదూ! కేక్స్,మఫిన్స్‌ని చూస్తే మన అమ్మాయిల మనసేమో ఊరుకోదు. కానీ వీటి తయారీకి వాడే మైదాతో మనకు చేటు. ఇంకా వీటిలో ఫైబర్, న్యూట్రియంట్లు ఉండకపోగా జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయి. బదులుగా తృణధాన్యాలతో చేసినవి ఎంచుకుంటే సరి. కోడిగుడ్డు, కూరగాయలముక్కలు వంటివిచేర్చుకుంటే అదనపు ప్రయోజనం.



◗ ప్రొటీన్ అందుతుందని ప్యాకేజ్‌డ్ మాంసాహారాన్నీ తీసుకోవద్దు. వీటిలో నిల్వకారకాలు, సోడియం అధిక మోతాదులో ఉంటాయి. అంతగా అవసరమైతే తాజా మాంసాన్ని అదీ తక్కువ నూనెతో చేసినవి తీసుకుంటే మేలు. ❑

# రక్తహీనత తగ్గించే తేగలు..



**తాటిటెంకల్ని నాటితే వచ్చే మొలకలే తేగలు. చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటిని ఉడకబెట్టినా, కాల్చి తిన్నా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. అవేంటో తెలుసుకుందామా!**

❖ తేగల్లో బి1, బి2, బి3, సి విటమిన్లతోపాటు పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పోషకాల లోపాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ సి తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి, వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, తేగలకు బ్లడ్ క్యాన్సర్‌ని తొలి దశలోనే నిర్మూలించే శక్తి కూడా ఎక్కువేనట.

❖ బరువు తగ్గానుకునే వారికి తేగలు మంచి ఎంపిక. వీటిల్లో పిండిపదార్థాలతో పాటూ పీచూ ఎక్కువగా ఉండి బరువుని తగ్గిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పేరుకునే అవకాశం ఉండదు కాబట్టి గుండె జబ్బులు వచ్చే ఆస్కారమూ తక్కువే.

❖ తాటి తేగల్ని మధుమేహులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇందులోని క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది బలహీనతతో బాధపడే స్త్రీలు రోజుకో తేగను తింటే ఈ సమస్యను సులువుగా అధిగమించొచ్చు. ❑

# కొత్త మార్పులను ఆహ్వానిద్దాం..

జీవితంలో సంతోషాలు.. కొత్త మార్పులను ఆశిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తాం. పిల్లల విషయంలోనూ కొత్త మార్పులను ఆహ్వానిద్దామా? ఎలాగంటే..

❖ ఏ లోటూ రాకుండా పెంచాలి.. ప్రతి అమ్మా తన పిల్లల విషయంలో ఇలానే ఆశిస్తుంది. అందుకే అడగకముందే అన్నీ అమర్చి పెడతాం. అలాకాకుండా ఈ సారి వాళ్ల పనులు వాళ్లే చేసుకునేలా చూడండి. స్నానానికి ముందు టవల్, వేసుకోవాల్సిన దుస్తులు తీసుకోవడం.. సమయానికి సిద్ధం అవడం లాంటి రోజువారీ అంశాలు అలవాటు చేయండి. స్వతంత్రంగా ఆలోచించడం అలవాటు అవుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా పర్లేదు. తర్వాత వాళ్లే అలవాటు పడతారు.

❖ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయిస్తేనే మంచి అమ్మానాన్నలు.. లేదంటే కానట్లే అని బాధపడుతుందటారు చాలామంది. అలా ఆలోచించనక్కర్లేదు అంటారు నిపుణులు. ఎంతసేపు కాదు ఎంత నాణ్యమైన సమయాన్ని ఇచ్చామన్నది ముఖ్యమట. ఆ సమయంలో వాళ్లతో మాట్లాడటం, ఆటలు, కథలు చెప్పడం. ఇలా వారితో కలిసి చేసే పనులకే ప్రాధాన్యమిస్తే మంచిది. ఈ రకంగా ప్లాన్ చేసుకోండి. అయితే తప్పక ఆ షెడ్యూల్ పాటించాలి. అంతేకాదు ఆ వేళలో 'నో డిజిటల్' నియమాన్నీ తప్పక పాటించాలి.

❖ రోజూ దగ్గరుండి కూర్చోబెట్టి చదివించినా మార్కులు తగ్గడం.. పనిగట్టుకొని ఇలా చేయొద్దని చెప్పినా మాట వినకపోవడం లాంటివి చూసినపుడు కోపం, విసుగు వచ్చేస్తాయి. లోపం మనలోనే ఉందా అన్న సందేహమూ కలుగుతుంది. పిల్లల పెంపకంలో ఇవన్నీ సహజమే. అలాంటప్పుడు ఇలా అవుతోందే అని బుర్ర బద్దలు కొట్టుకుంటేనే సమస్య. బదులుగా ఏం చేస్తే ఈ తీరు మార్చొచ్చు అని ఆలోచించమంటున్నారు నిపుణులు.

❖ ఈ తరం పిల్లల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి. మనం చెప్పినట్లే సాగాలి అంటే వాళ్లు మరింత మొండికేస్తారు. వాళ్ల ఆలోచనలనీ వినండి. కావాలంటే సూచనలు ఇవ్వండి దాంతోపాటు ఫలితం ఏదైనా బాధ్యత తీసుకోవాలన్న స్పృహ కలిగిస్తే వాళ్లూ జాగ్రత్తగా ఉంటారు. ఈ తీరు వాళ్లలో ఆత్మ విశ్వాసం పెంచడమే కాదు.. ఏది చేసినా ఒకటికి రెండుసార్లు సరిచూసుకుంటారు. ❑



# రాజస్థాన్ మిఠాయి రుచులు

**సాయంత్రం పూట అలా ఏ పానీపూరీనో, చాట్‌నో తినడానికి వెళ్తే మనకి ఎక్కువగా పలకరించేవి రాజస్థాన్ తోపుడు బళ్లే. నిజానికి రాజస్థాన్ స్వచ్ఛమైన నేతితో చేసిన మిఠాయిలకు ప్రసిద్ధి అని తెలుసా? ఘేవర్, మావా, ఇమ్మర్తి, దిల్ కుసార్ లాంటివి రాసజస్థాన్ ప్రత్యేకం.**



**ఘేవర్ :** సన్నని చిల్లులతో జల్లెడలా కనిపిస్తుంది. చూడగానే దీన్ని ఎలా చేస్తారా అనిపించేలా ఉంటుంది. తీజ్, రక్షాబంధన్ల ప్రత్యేకంగా ఈ ఘేవర్‌ని తయారుచేస్తారు. పైన పాలతో చేసిన రబ్డీ వేస్తే రుచి మహాద్భుతంగా ఉంటుంది. అందుకే ఒకప్పుడు రాస్థాన్‌కే పరిమితం అయిన ఈ వంటకం ఇప్పుడు దాదాపు అన్ని నగరాల్లోనూ దొరుకుతుంది.

**లప్సీ :** పాలు, గోధుమలు, నెయ్యి, బెల్లంతో చేసే ఈ వంటకాన్ని పురాతన కాలం నుంచీ దేవతలకి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఆటాలప్సీ, గులాబీలప్సీ, బాదంలప్సీ ఇలా అనేకరకాలుగా వండుతారు. పండగలప్పుడు ప్రముఖంగా కనిపించే వంటకం ఇది. దీపావళినాడు పెసరపప్పుతో చేసిన మూంగ్‌దాల్ లప్సీని వండటం స్థానిక ఆచారం. దంచిన మొక్కజొన్నలతో చేసిన జాజరియా లప్సీని ఒకసారి తింటే మరిచిపోలేరట.

**పంజీరి :** కృష్ణుడికి నైవేద్యంగా వండే ఆయుర్వేద వంటకం ఇది. ఐదు ఔషదాలతో వండే వంటకం కాబట్టి దీనిని పంజీరి అంటారు. ప్రధానంగా శొంఠి, మిరియాలతో చేస్తారు. కృష్ణాష్టమి నాడు దేవకీ, యశోదల కోసం ప్రత్యేకంగా వండుతారట.

**మెతీచూర్ లడ్డు :** లడ్డూల రుచి చూడాలంటే రాజస్థాన్‌లోనే చూడాలి. అవును మనం తినే మోతీచూర్‌లడ్డూ, బేసన్ లడ్డూలు అక్కడి నుంచి వచ్చినవే. అవేనా మార్వారి లడ్డూ, మిల్లెట్ లడ్డూ సహా ఏం తినాలన్నా రాజస్థాన్ వెళ్లాల్సిందే. ఇవేకాదు గుజియా, సూత్రాఫేణి, చుర్మా, గుడ్‌గట్టా, మావాకచోరి, మోహన్‌తార, బూందిలాంటి మనకు తెలియని తీపి మిఠాయిల రుచుల కథలు అక్కడ చాలానే ఉన్నాయి. ❑



# 'దూత'



భారతదేశ చరిత్రలో మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది. దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంత వరకు వైరుధ్యాలు రూపుమాపి శాంతిని నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటి. ఇప్పటికే వివిధ దేశాలలో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలో ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్ధంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవికెక్కక్కలేదు. ఆ దూతను సంహారించండి. అని తన అనుచరులను అజ్ఞాపిస్తే దూతగా వచ్చిన వారిని సంహారించరాదు అని చెప్పిన వాళ్లల్లో విభీషనుడు ఒకరు ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పుపెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరి, పరి విధాలుగా చెప్పినా కౌరవులు వినిలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'రారాజా! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

RENAULT TRIBER
life on demand




5 నుండి 7 సీట్స్ వరకు
EMI మొదలు ₹6 999/-కే#
ధర ప్రారంభం ₹5.99 లక్షలు*



వైర్‌లెస్ చార్జర్
17.78 cm TFT ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్
6-వే అడ్జస్టబుల్ డ్రైవర్ సీట్ ఆర్మ్‌రెస్ట్‌తో

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD.

terms and conditions apply. *the above-mentioned price of ₹5 99 500 is for the base variant of the Triber and is exclusive of all local taxes. #₹6 999 EMI based on a loan amount of ₹4.11 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount or tenure. finance at the sole discretion of Renault Finance. corporate/PSU/defence personnel/government employee/professional benefits applicable on each model are basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice or limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. prices & offers are valid till 31st January 2024 and can be availed of exclusively through Renault dealerships. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: TELANGANA: HYDERABAD:** RENAULT Banjara Hills Mob: +91 7428892716, RENAULT Begumpet Mob: +91 9311733972, RENAULT Gachibowli Mob: +91 9289220863, RENAULT Hitech City Mob: +91 9311733970, RENAULT Kukatpally Mob: +91 7067322620, RENAULT LB Nagar Mob: +91 9311700671. **SIDDIPET**: RENAULT Siddipet Mob: +91 8527235114. **VIKARABAD:** RENAULT Vikarabad Mob: +91 9311733961. **ZAHIRABAD:** RENAULT Zahirabad Mob: +91 9311733977.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.